APTEL/26/A4813



# శ్రీ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

కొత్త ఆలోచన.. కొత్త వార్త




సంపుటి : 01 సంచిక :73 ఎడిటర్.: కూరేటి సతీష్ పేజిలు : 08, వెల రూ. 2రూ/ ఆదివారం - 20 - సెప్టెంబర్ - 2026

Published From : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## మరోసారి యూరప్ పర్యటనకు జగన్.. షరతులతో సీబీఐ కోర్టు అనుమతి




- కుటుంబంతో కలిసిన యూరప్ పర్యటనకు వెళ్లనున్న జగన్
- 15 రోజుల పర్యటనకు సమ్మతి తెలిపిన నాంపల్లిలోని సీబీఐ ప్రత్యేక కోర్టు

## వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారు: కిషన్ రెడ్డి




- పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అన్న కిషన్ రెడ్డి
- గతంలో సబిత, తలసాని రాజీనామా చేయకుండానే కేసీఆర్ వారికి మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపాటు




## మోదీ, గడ్కరీలకు ధన్యవాదాలు తెలిపిన పవన్ కల్యాణ్

కొప్పర్తి-కడప బైపాస్ రహదారికి రూ. 304 కోట్లు కేటాయించిన కేంద్రం

- రాష్ట్రాభివృద్ధికి కేంద్రం ఎంతో సహకరిస్తోందన్న పవన్ కల్యాణ్
- ఈ ప్రాజెక్టు కారణంగా రాయలసీమలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని వెల్లడి

## భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం

భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరణ




చిన్న నగరాల్లోనూ స్టార్టప్‌లు వస్తుండటం శుభపరిణామం అన్న ప్రధాని

రూ. లక్ష కోట్లతో ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన ప్రారంభం

కొత్తగా చేరిన ఉద్యోగులకు నిరంతర అభ్యాసంపై ప్రధాని మోదీ సూచన

ఢిల్లీ: దేశ యువత సామర్థ్యానికి, వారి సత్తాకు దేశంలోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థే ఒక గొప్ప ఉదాహరణ అని మిగతా 2 లో

# ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు

రాష్ట్రవ్యాప్తంగా 513 మండలాల్లో కరవు ఛాయలు ఉన్నట్టు ప్రాథమిక అంచనా

- సూక్ష్మ సేద్యం, ప్రకృతి సాగుకు అత్యధిక ప్రాధాన్యత
- తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు కార్యాచరణ
- త్వరలో కరువు మండలాల ప్రకటన
- రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి, : రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేసి... అక్టోబర్ 1న కరువు మండలాలను ప్రకటించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కరువు మండలాలను గుర్తించడంతో పాటు ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. మిగతా 2 లో




## ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు, ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు

- శ్రీశైలం నుంచి 84 టీఎంసీలు వాడామన్నది పచ్చి అబద్ధం
- గత మూడేళ్లలో ఏపీ 718, తెలంగాణ కేవలం 216 టీఎంసీలే వాడిందన్న హరీశ్ రావు
- రాష్ట్ర చరిత్రలోనే ఈ ఏడాది అత్యల్పంగా కృష్ణా జలాల వినియోగం

## వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి

ప్రజా ప్రభుత్వం కృషితో వరంగల్ విమానాశ్రయం కల సాకారం కాబోతోంది

- ★ తెలంగాణకు కొత్త చిహ్నంగా నిలవనున్న వరంగల్ మామునూరు విమానాశ్రయం
- ★ ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని.. పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, పెట్టుబడులకు కొత్త గేట్‌వే



హైదరాబాద్: వరంగల్ ఎయిర్ పోర్టు కు పేరు సూచించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రభుత్వం కృషితో వరంగల్ విమానాశ్రయం కల సాకారం కాబోతోందన్నారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్లపాటు కుటుంబ ప్రయోజనాలు, విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లపైనే దృష్టి పెట్టారు తప్ప.. వరంగల్ విమానాశ్రయం సాధించటంపై మిగతా 2 లో

## విశాఖలో 'పేదలకు పట్టాభిషేకం'.. లబ్ధిదారులకు ఆస్తి హక్కు పత్రాలు అందించిన సీఎం చంద్రబాబు

విశాఖలో 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం

28,445 కుటుంబాలకు ఇంటి పట్టాలు పంపిణీ

పేదల ఇళ్ల కోసం 399 ఎకరాల భూమి క్రమబద్ధీకరణ

పట్టాలు అందించి ర్యాంప్ వాక్‌తో అలరించిన సీఎం చంద్రబాబు

పంపిణీ చేసిన ఆస్తుల విలువ రూ.8,874 కోట్లు




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో 'పేదలకు పట్టాభిషేకం' మిగతా 2 లో




## గత ప్రభుత్వ అసమర్థత వల్లే కాళేశ్వరం కూలింది

- రైతుల కష్టాలకు భారాస వైఫల్యమే కారణం
- వచ్చే వర్షాకాలం నాటికి మూడు బ్యారేజీలకు మరమ్మతులు పూర్తి
- తాగునీటికి తొలి ప్రాధాన్యం
- ఎల్‌నినోపై చర్చలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

# నా జీవితం ధన్యమైంది.. ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను

మీ ఇంటిపై సర్వ హక్కులు మీవేనని సీఎం చంద్రబాబు భరోసా

- విశాఖలో చంద్రబాబు ఎమోషనల్
- విశాఖలో 28,445 కుటుంబాలకు ఇళ్ల పట్టాల పంపిణీ
- విశాఖను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని భారీ ప్రకటన
- గోదావరి జలాలతో నగర నీటి కష్టాలు శాశ్వతంగా తీరుస్తామని హామీ
- గత ప్రభుత్వ పాలనలో భూ కబ్జాలు, కూల్చివేతలపై తీవ్ర విమర్శలు



అమరావతి: విశాఖ నగరంలోని వేలాది పేద కుటుంబాల దశాబ్దాల కల నెరవేరింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం ద్వారా 28,445 కుటుంబాలకు వారు నివసిస్తున్న ఇళ్లపై సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. శనివారం విశాఖలో జరిగిన సభలో ఆయన లబ్ధిదారులకు కన్వీనియన్స్ డీడ్స్ అందజేశారు. ఈ నిర్ణయంతో వారి జీవితాల్లో మిగతా 2 లో




## రూ.20 వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించాలి

- ఎల్‌నినో ఉపశమన చర్యలకు కేంద్రం ఆర్థిక సాయం చేయాలి
- శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం
- వేసవిని మించి విద్యుత్ వినియోగమున్నా అవసరాలు తీరుస్తున్నాం
- అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్: 'ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో

# బ్రిక్స్ సదస్సుతో ప్రపంచ వేదికపై భారత్ స్థానం మరింత బలోపేతం!

న్యూఢిల్లీ: న్యూఢిల్లీ వేదికగా జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు తర్వాత అంతర్జాతీయ వేదికపై భారత్‌కు దౌత్యపరమైన ప్రాధాన్యం మరింత స్పష్టమైందని 'డైరెక్టస్' నివేదిక పేర్కొంది. ముఖ్యంగా 2025 పహల్గామ్ ఉగ్రదాడిని బ్రిక్స్ న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో తీవ్రంగా ఖండించడం, సరిహద్దు దాటి ఉగ్రవాదుల కదలికలు, ఉగ్రవాదానికి నిధులు, సురక్షిత స్థావరాలకు వ్యతిరేకంగా స్పష్టమైన వైఖరి తీసుకోవడం భారత్ చాలాకాలంగా ప్రస్తావిస్తున్న అంశాలకు మద్దతు లభించినట్లయిందని తెలిపింది. పహల్గామ్ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్నా నేరపూరితమైనదిగా, సమర్థించలేనిదిగా పేర్కొన్నాయి. ఉగ్రవాద చర్యలకు పాల్పడినవారితో పాటు వారికి మద్దతు ఇచ్చేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా డిక్లరేషన్ స్పష్టం చేసింది. అయితే డిక్లరేషన్‌లో పాకిస్థాన్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. ఈ అంశాన్ని దాచాల్సిన అవసరం లేదని, అదే సమయంలో అతిగా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం కూడా లేదని 'డైరెక్టస్' పేర్కొంది. వివిధ భౌగోళిక, రాజకీయ ప్రయోజనాలు ఉన్న దేశాలు కలిసి ఉగ్రవాదంపై ఇలాంటి భాషను అంగీకరించడం భారత్‌కు దౌత్యపరంగా ముఖ్యమైన పరిణామమని విశ్లేషించింది. ఉగ్రవాదాన్ని కేవలం దాడి చేసిన వ్యక్తితో మాత్రమే పరిమితం చేయలేమని నివేదిక పేర్కొంది. ఆయుధాలు, శిక్షణ, నిధులు, సమాచార వ్యవస్థలు, నియామక నెట్‌వర్క్‌లు, సురక్షిత ప్రాంతాల వంటి మొత్తం వ్యవస్థపై చర్యలు అవసరమని తెలిపింది. ఈ అంశాలపై బ్రిక్స్ డిక్లరేషన్‌లో వచ్చిన ప్రస్తావన ప్రాధాన్యమైనదని పేర్కొంది. అదే సమయంలో భారత్ అనుసరిస్తున్న బహుముఖ విదేశాంగ విధానాన్ని కూడా నివేదిక ప్రస్తావించింది. అమెరికాతో సంబంధాలను విస్తరిస్తూనే రష్యాతో భాగస్వామ్యాన్ని భారత్ కొనసాగిస్తోంది. క్వాడ్‌లో సభ్యత్వంతో పాటు బ్రిక్స్‌లో కీలక పాత్ర పోషిస్తోంది. చైనాతో విభేదాలు ఉన్నప్పటికీ.. జాతీయ ప్రయోజనాలకు అవసరమైన చోట ఆ దేశంతో చర్చలు కొనసాగిస్తోంది. వివిధ దేశాల మధ్య భిన్నమైన అభిప్రాయాలు ఉన్నప్పటికీ.. భారత్ తన భద్రతకు సంబంధించిన అంశాలను బ్రిక్స్ వంటి వేదికపై చర్చకు తీసుకురాగలిగిందని 'డైరెక్టస్' విశ్లేషించింది. దీనివల్ల ఏ ఒక్క భౌగోళిక రాజకీయ కూటమిపై ఆధారపడకుండా స్వతంత్రంగా వ్యవహరించే దేశంగా భారత్ తన దౌత్యపరమైన స్థాయిని మరింత స్పష్టంగా చూపించిందని నివేదిక పేర్కొంది.

# కర్ణాటక పర్యటనలో అమిత్ షాకు అస్వస్థత

ఢిల్లీ: కర్ణాటక పర్యటనలో ఉన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో హుబ్బళ్లిలో ముందుగా నిర్ణయించిన కార్యక్రమానికి ఆయన హాజరు కాలేకపోయారు. వైద్యులు విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతో ఆయన హోటల్‌కే పరిమితమయ్యారు. హుబ్బళ్లిలోని కేఎల్ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసవిర్మఠ్ మెడికల్ కాలేజీ నూతన భవనాన్ని, 1,200 పడకల కేఎల్ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను అమిత్ షా ప్రారంభించాల్సి ఉంది. రూ.700 కోట్ల వ్యయంతో ఈ మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమం నిమిత్తం షెడ్యూల్ ప్రకారమే శుక్రవారం రాత్రి ఆయన హుబ్బళ్లి చేరుకుని ఒక హోటల్‌లో బస చేశారు. అయితే, శనివారం ఉదయం ఆయన అనారోగ్యానికి గురికావడంతో ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. అమిత్ షా గైర్హాజరీలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యా శాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనారోగ్య కారణాల వల్లే అమిత్ షా ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని కేఎల్ఈ సొసైటీ ఛైర్మన్ ప్రభాకర్ కోరే స్పష్టం చేశారు.

## మోదీ, గడ్కరీలకు ధన్యవాదాలు
# తెలిపిన పవన్ కల్యాణ్

అమరావతి: కడప జిల్లాలోని కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ ను కడప బైపాస్‌తో అనుసంధానించే నూతన రహదారి నిర్మాణ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈ ప్రాజెక్టు మంజూరుతో పాటు రూ. 304.44 కోట్ల నిధులను కేటాయించినట్లు కేంద్ర రహదారులు, ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రకటించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రధానమంత్రి మోదీకి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర మౌలిక వసతుల కల్పనకు, పారిశ్రామిక పురోగతికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం అందిస్తున్న సహకారం అభినందనీయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో (ఎజ×జ) కొప్పర్తి అత్యంత కీలకమైన నోడ్‌గా ఉందన్న ఆయన... కొత్తగా నిర్మించే అనుసంధాన రహదారి అందుబాటులోకి వస్తే పారిశ్రామిక సరుకు రవాణా మరింత వేగవంతం, సులభతరం అవుతుందని వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ఫలితంగా రాయలసీమ ప్రాంతంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఏర్పడటంతో పాటు, భారీ స్థాయిలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, వాణిజ్య కార్యకలాపాలు పెరిగి రాయలసీమ ముఖచిత్రం మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విశాఖలో 'పేదలకు పట్టాభిషేకం'.. లబ్ధిదారులకు ఆస్తి హక్కు పత్రాలు అందించిన సీఎం చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేలాది నిరుపేద కుటుంబాలకు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న ఇంటి స్థలాల పట్టాలను (ఆస్తి హక్కు పత్రాలు) ఆయన స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా నగరంలోని 28,445 కుటుంబాలకు వారి సొంతింటి కల సాకారమైంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల ఇళ్ల స్థలాల కోసం 399 ఎకరాల భూమిని క్రమబద్ధీకరించింది. ఈ క్రమబద్ధీకరించిన స్థలాలకు సంబంధించిన పట్టాలను లబ్ధిదారులకు అందించారు. పంపిణీ చేసిన ఈ ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ.8,874 కోట్లు ఉంటుందని అంచనా. ఈ కార్యక్రమం నగరంలో పండగ వాతావరణాన్ని తలపించింది. అంతకుముందు, ఇవాళ విశాఖపట్నం చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. పట్టాల పంపిణీ కార్యక్రమం అనంతరం చంద్రబాబు లబ్ధిదారులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు. వేదికపై ఏర్పాటు చేసిన ర్యాంప్‌పై నడుస్తూ ఆయన లబ్ధిదారులను, సభకు హాజరైన వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాటు పలువురు కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు. దశాబ్దాలుగా ఉన్న తమ సమస్యకు పరిష్కారం లభించడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

## పాక్ కదలికలపై ఇక 24 గంటల నిఘా..
# ఈఓఎస్-05తో మారనున్న పరిస్థితులు?

ఢిల్లీ: భారత్ అంతరిక్ష రంగంలో మరో కీలక అడుగు వేసింది. భూస్థిర కక్ష్యలోకి పంపిన ఈఓఎస్-05 ఉపగ్రహం దేశానికి నిరంతర నిఘా సామర్థ్యాన్ని అందించనుందని 'ద డిప్లొమాట్' నివేదిక పేర్కొంది. ముఖ్యంగా సంక్షోభ సమయంలో పాకిస్థాన్ నౌకలు, విమానాలు, వ్యూహాత్మక వనరులు, సైనిక బలగాల కదలికలను ఎప్పటికప్పుడు గమనించే అవకాశం భారత్‌కు లభించనుందని తెలిపింది. సెప్టెంబర్ 4న జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ఈఓఎస్-05ను భూస్థిర కక్ష్యలోకి చేర్చింది. భూమికి దాదాపు 34,900 నుంచి 35,900 కిలోమీటర్ల ఎత్తులో ఉండే ఈ కక్ష్యతో భారత ఉపఖండంపై నిరంతర నిఘా కొనసాగించవచ్చు. ఈ ఉపగ్రహం ద్వారా దేశానికి వ్యూహాత్మక సమాచారాన్ని అందించే తొలి ప్రత్యేక ఇమేజింగ్ ఉపగ్రహంగా ఈఓఎస్-05 నిలుస్తుందని ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. భారత్ ఇప్పటికే పలు నిఘా ఉపగ్రహాలను దిగువ భూకక్ష్యలో ఉపయోగిస్తోంది. ఇవి అత్యంత స్పష్టమైన చిత్రాలను అందిస్తాయి. అయితే అవి భూమి చుట్టూ వేగంగా తిరుగుతుండటంతో ఒక ప్రాంతాన్ని నిరంతరం గమనించడం సాధ్యం కాదు. ఈఓఎస్-05 విషయంలో ఈ పరిమితి తగ్గనుంది. సైనిక కదలికలను నిరంతరం గమనించడం వల్ల లక్ష్యాన్ని గుర్తించిన తర్వాత దానిపై చర్య తీసుకునే సమయం తగ్గుతుందని నివేదిక తెలిపింది. కచ్చితమైన దాడులకు క్షిపణుల సామర్థ్యంతో పాటు లక్ష్యం ఎక్కడుందన్న తాజా సమాచారం కూడా కీలకమేనని పేర్కొంది. ఇదే సమయంలో భారత్ తన అంతరిక్ష నిఘా వ్యవస్థను మరింత విస్తరించే ప్రణాళికలో ఉంది. 2024లో కేంద్ర భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ 52 రక్షణ ఉపగ్రహాలను ప్రయోగించే స్పేస్ బేస్డ్ సర్వైలెన్స్-3 కార్యక్రమానికి ఆమోదం తెలిపింది. వీటిలో 21 ఉపగ్రహాలను ఇస్రో, 31 ఉపగ్రహాలను ప్రైవేటు రంగం అభివృద్ధి చేయనున్నాయి.

## వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను
# విపరీతంగా ప్రోత్సహించారు: కిషన్ రెడ్డి

హైదరాబాద్: ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలకు చెంపపెట్టు అని కేంద్ర మంత్రికిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు హైదరాబాదులో మీడియాతో మాట్లాడిన ఆయన... ఉమ్మడి ఏపీలో వైఎస్ రాజశేఖరరెడ్డి, తెలంగాణలో కేసీఆర్ ప్రజాస్వామ్య సూత్రాలను పక్కనబెట్టి ఫిరాయింపులను విపరీతంగా ప్రోత్సహించారని ఆరోపించారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌లకు ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయకుండానే మంత్రి పదవులు కట్టబెట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారని, బీజేపీ శ్రేణులు జరిపిన నిరంతర న్యాయపోరాటం వల్లే ఆయనపై అనర్హత వేటు ముప్పు వచ్చిందని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ భూదందాలు, అవినీతిలోనే పోటీపడుతున్నాయని... 'దోచుకోవడం-దాచుకోవడం' తప్ప ప్రజాక్షేమం పట్టడం లేదని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ పాలనపై అనేక అవినీతి ఆరోపణలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పటివరకు వారిపై ఏలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా 'మ్యాచ్ ఫిక్సింగ్' రాజకీయాలు నడుపుతున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు నెరవేర్చలేక ప్రజల దృష్టిని మళ్లించడానికే ఇరు పార్టీలు పరస్పరం నాటకాలు ఆడుతున్నాయని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు కాంగ్రెస్ ఎంపీ టికెట్ ఏ ప్రాతిపదికన ఇచ్చారో రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే ఏ ఎన్నికలకైనా బీజేపీ సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని వెల్లడించారు.

# ఎక్కడా పంట నష్టం జరగకుండా ముందస్తు చర్యలు

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులపై ప్రతీ నెలా కేంద్రానికి నివేదికలు పంపించాలని నిర్దేశించారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, కరువు ప్రభావం, వ్యవసాయ--ఉద్యాన పంటల పరిస్థితి, రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులు, పంటలను కాపాడేందుకు తీసుకోవాల్సిన తక్షణ చర్యలు, తాగునీటి సరఫరాపై క్యాంపు ఆఫసులో శనివారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. కరువు మండలాల గుర్తింపు ప్రక్రియలో భాగంగా ఆరు శాఖల నుంచి అందే సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుని...వర్షపాతం, పంటల సాగు పరిస్థితి, భూగర్భ జలాలు, నేలలో తేమ శాతం, శాటిలైట్ చిత్రాలు, జలాశయాల్లో నీటి నిల్వలు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలిస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

513 మండలాల్లో కరువు ఛాయలు

2026 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రాష్ట్రంలోని 28 జిల్లాల్లో ప్రాథమిక అంచనా ప్రకారం మొత్తం 513 మండలాల్లో కరువు నెలకొందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. వీటిలో 268 మండలాల్లో పరిస్థితి తీవ్రంగాను, 245 మండలాల్లో మోస్తరుగా ఉందన్నారు. కరువు పరిస్థితులపై క్షేత్రస్థాయి పరిశీలనను వ్యవసాయ శాఖ చేపడుతుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ల మార్గదర్శకత్వంలో క్షేత్ర స్థాయి బృందాలు పంట నష్టం, దిగుబడి నష్టాన్ని పరిశీలిస్తాయని, అనంతరం వ్యవసాయ శాఖ క్షేత్ర పరిశీలన నివేదికను జిల్లా కలెక్టర్లకు సమర్పిస్తుందని చెప్పారు. కరువు ప్రతిపాదనలను రెవెన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖకు జిల్లా కలెక్టర్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. దీనికి సెప్టెంబర్ 24 చివరి తేదీగా నిర్ణయించినట్టు వెల్లడించారు. ఈ ప్రతిపాదనలను సెప్టెంబర్ 29న రాష్ట్ర స్థాయి కమిటీ సమావేశంలో పరిశీలిస్తారని తెలిపారు.

ఉద్యాన పంటలపై ఎల్‌నినో ప్రభావం

ఉద్యాన పంటలు కాడటానికి ఇప్పటికే రూ.190 కోట్లు కేటాయించామని, వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సమీక్షలో సీఎం అన్నారు. వర్షాభావ పరిస్థితులతో పాటు ఎల్‌నినో ప్రభావాన్ని కూడా అధికారులు వివరించారు. రాష్ట్రంలోని 21 జిల్లాల్లో 1,357 పి ఎస్ కే ల పరిధిలో ఉన్న పంటలు హై రిస్క్ కేటగిరీలో ఉన్నాయన్నారు. ఎల్‌నినోతో 17,916 హెక్టార్లలోని నారింజ, బత్తాయి, మామిడి, ఎర్ర మిరప, ఉల్లి, కూరగాయల పంటలు ప్రభావితం కానున్నాయని తెలిపారు. నీటి లభ్యత తగ్గుతున్న పరిస్థితుల్లో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణాన్ని కాపాడేందుకు మైక్రో ఇరిగేషన్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ కింద రైతులకు సంబంధించిన నాలుగు కీలక సేవలను 'మన మిత్ర' వాట్సప్ గవర్నెన్స్ కింద అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు. సూక్ష్మ సేద్యంతో పాటు ప్రకృతి సేద్యం వైపు రైతులను మళ్లించేలా చూడాలని సీఎం నిర్దేశించారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

రాష్ట్రంలో ఎక్కడా తాగునీటికి ప్రజలు ఇబ్బందిపడకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. తాగునీటికి బోర్లపైన ఆధారపడే ప్రాంతాలకు అవసరమైతే అదనంగా ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించేలా చూడాలన్నారు. విశాఖ తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలన్నారు. ఇంజినీర్లు, కాంట్రాక్టర్లతో అత్యవసర సమావేశం నిర్వహించి విశాఖ తాగునీటి సరఫరా సంబంధిత పనులు చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. విశాఖ సమీపంలోని రిజర్వాయర్లు నింపేందుకు యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టే అవకాశాలను పరిశీలించాలన్నారు. మేఘాద్రిగడ్డకు పోలవరం ఎల్ఎంసీ నుంచి ప్యాకేజీ నెం.8 కింద పైపులైన్ ద్వారా నీటిని తరలించే పనుల్లో వేగం పెంచాలన్నారు. విశాఖ నగరానికి మరో 2 నెలలకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

# భారత యువత సత్తాకు స్టార్టప్‌లే నిదర్శనం

ఢిల్లీ: దేశ యువత సామర్థ్యానికి, వారి సత్తాకు దేశంలోని స్టార్టప్ పర్యావరణ వ్యవస్థే ఒక గొప్ప ఉదాహరణ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఒకప్పుడు కేవలం పెద్ద నగరాలకే పరిమితమైన స్టార్టప్‌ల కథ ఇప్పుడు చిన్న పట్టణాలకు, నగరాలకు కూడా విస్తరించిందని ఆయన పేర్కొన్నారు. 20వ రోజ్‌గార్ మేళా సందర్భంగా శనివారం ఆయన వివిధ ప్రభుత్వ సంస్థలకు కొత్తగా ఎంపికైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 45 ప్రాంతాల నుంచి 51,000 మందికి పైగా యువతకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "భారతదేశం నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా నిలిచింది. గుర్తించబడిన స్టార్టప్‌లలో దాదాపు సగం టైర్-2, టైర్-3 నగరాల్లోనే ఉన్నాయి. ఇది భారతదేశ నూతన ఆర్థిక వ్యవస్థలో గ్రామాలు, పట్టణాలు, చిన్న నగరాల నుంచి వచ్చిన యువత కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని చూపిస్తోంది" అని వివరించారు. చిన్న పట్టణాలకు చెందిన యువత తమ సొంత ఆలోచనలతో కొత్త కంపెనీలను స్థాపిస్తూ, తమతో పాటు ఇతర యువతకు ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వ రంగంతో పాటు ప్రైవేటు రంగంలోనూ ఉపాధి అవకాశాలను వేగంగా విస్తరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ స్పష్టం చేశారు. "ఈ లక్ష్యంతోనే సుమారు రూ. 1 లక్ష కోట్లతో 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'ను ప్రారంభించాం. ఈ పథకం ద్వారా దాదాపు 2 కోట్ల మంది యువత తొలిసారిగా ఉద్యోగ రంగంలోకి ప్రవేశించే అవకాశం లభిస్తుంది. మొదటిసారి ఉద్యోగంలో చేరేవారికి రూ. 15,000 వరకు ప్రోత్సాహకం అందించడంతో పాటు, కొత్త ఉద్యోగాలను సృష్టించే యాజమాన్యాలకు కూడా ప్రోత్సాహకాలు ఉంటాయి" అని తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థలో భాగం కాబోతున్న నూతన ఉద్యోగులకు ప్రధాని కీలక సూచనలు చేశారు. "మీరు, మీ తల్లిదండ్రులు ఎదుర్కొన్న ఇబ్బందులు, కష్టాలు దేశంలోని ఏ పౌరుడూ ఎదుర్కోకుండా చూడటమే మీ లక్ష్యం కావాలి. ప్రభుత్వ సేవలో చేరిన వెంటనే ఈ మిషన్‌ను మీరు చేపట్టాలి" అని పిలుపునిచ్చారు. నిరంతరం నేర్చుకోవడం, కొత్త నైపుణ్యాలు, టెక్నాలజీని అందిపుచ్చుకోవడం చాలా ముఖ్యమని ఆయన అన్నారు. ఇందుకోసం 'మిషన్ కర్మయోగి'ని రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటికే 1.70 కోట్ల మంది ప్రభుత్వ ఉద్యోగులు 'ఐ+గాు కర్మయోగి' ప్లాట్‌ఫామ్‌లో చేరారని, కొత్తగా చేరే వారి కోసం 'కర్మయోగి ప్రారంభ్' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని సిద్ధం చేశామని వివరించారు. మీరు మిమ్మల్ని ఎంతగా మెరుగుపరుచుకుంటే, దేశ పౌరులకు అంత మెరుగైన సేవలు అందించగలరని ప్రధాని పేర్కొన్నారు.

## నా జీవితం ధన్యమైంది.. ప్రాణం ఉన్నంతవరకు
# ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను
## విశాఖలో చంద్రబాబు ఎమోషనల్

అమరావతి: విశాఖ నగరంలోని వేలాది పేద కుటుంబాల దశాబ్దాల కల నెరవేరింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం ద్వారా 28,445 కుటుంబాలకు వారు నివసిస్తున్న ఇళ్లపై సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. శనివారం విశాఖలో జరిగిన సభలో ఆయన లబ్ధిదారులకు కన్వీనియన్స్ డీడ్స్ అందజేశారు. ఈ నిర్ణయంతో వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపామని అన్నారు. వేలాది కుటుంబాల దశాబ్దాల కల సాకారమైన వేళ వారి ముఖాల్లో వెల్లివిరిసిన ఆనందాన్ని చూసి, "మీ ముఖాల్లో ఈ ఆనందం చూస్తే నా జీవితం ధన్యమైంది. నా ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను" అంటూ చంద్రబాబు భావోద్వేగంతో ప్రసంగించారు. ఇది కేవలం పట్టాల పంపిణీ కాదని, పేద ప్రజల ఆత్మగౌరవానికి, వారి పిల్లల భవిష్యత్తుకు చేస్తున్న పట్టాభిషేకం అని ఆయన అభివర్ణించారు.

### మిగిలిన వారికీ త్వరలోనే పట్టాలు.. అధికారులకు ఆదేశాలు

ఈ కార్యక్రమంతోనే ఆగమని, వివిధ కారణాలతో ఆగిపోయిన మరో 35 కాలనీల్లోని 10,000 కుటుంబాలకు, వివాదాల్లో ఉన్న పంచగ్రామాల పరిధిలోని 12,149 మందికి కూడా త్వరలోనే పట్టాలు అందించి శాశ్వత హక్కులు కల్పిస్తామని చంద్రబాబు సభాముఖంగా హామీ ఇచ్చారు. "దేవాలయ భూముల వివాదాలను కోర్టుల ద్వారా పరిష్కరించి, వీలైనంత తొందరగా మీ అందరికీ న్యాయం చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది" అని ఆయన కలెక్టర్‌కు వేదిక నుంచే ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికీ హక్కు పత్రాలు అందించి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడటమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

దాన్ని నిర్వహించాలంటే ఏనుగును మేపినట్టే!

గత ఐదేళ్ల పాలనపై చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గత ఐదేళ్లు ఒక పీడకల. రూ.10 లక్షల కోట్ల అప్పులు, ఎక్కడ చూసినా కుంభకోణాలు, భూకబ్జాలు, కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు. ప్రశాంతమైన ఉత్తరాంధ్రలో అలజడి సృష్టించారు. శుక్రవారం వచ్చిందంటే ఏ ఇంటిని కూలుస్తారో తెలియని భయానక వాతావరణం ఉండేది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "విశాఖను రాజధాని చేస్తామంటూనే, రుషికొండపై ఋషులు తపస్సు చేసిన చోట ప్యాలెస్‌లు కట్టుకున్నారు. ఆ ప్యాలెస్‌ను ఏం చేయాలో కూడా అర్థం కాని దుస్థితిలో మేమున్నాం. దాన్ని నిర్వహించాలంటే ఏనుగును మేపినంత ఖర్చు అవుతుంది" అని ఎద్దేవా చేశారు. "నాడు కబ్జాలు, కూల్చివేతలు ఉంటే.. నేడు హక్కులు, భరోసా ఇస్తున్నాం. విధ్వంసం నుంచి వికాసం వైపు, భయం నుంచి భరోసా వైపు, నిరాశ నుంచి కొత్త ఆశల వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం" అని ఆయన ఉద్ఘాటించారు.

విశాఖ ఇక విశ్వనగరం.. నీటి సమస్యకు ఎన్డీయే గ్యారెంటీ!

విశాఖపట్నం భవిష్యత్తుపై చంద్రబాబు స్పష్టమైన దార్శనికతను ఆవిష్కరించారు. "రాబోయే రోజుల్లో విశాఖ ఒక విశ్వనగరంగా మారబోతోంది. ఇది ఇక అన్‌స్టాపబుల్. గూగుల్, రిలయన్స్ డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులతో పాటు అనేక ఐటీ పరిశ్రమలు వస్తున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఒక గేమ్ ఛేంజర్‌గా మారనుంది" అని ఆయన ప్రకటించారు. విశాఖ నీటి సమస్యపై కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, "ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గినా, ముందుచూపుతో మేము పూర్తి చేసిన పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీళ్లు తెచ్చాం. ఇప్పుడు అదే కాలువను విశాఖ వరకు పొడిగించి, గోదావరి జలాలతో నగర దాహార్తిని శాశ్వతంగా తీర్చే బాధ్యత మా ఎన్డీయే ప్రభుత్వానిది. భవిష్యత్తులో విశాఖకు నీటి కొరత ఉండదు, ఇది మా గ్యారెంటీ" అని చంద్రబాబు గట్టిగా హామీ ఇచ్చారు.

అభివృద్ధికి అండగా నిలవండి.. 2047 లక్ష్యం మనదే!

పరిశ్రమలు తెచ్చి అవకాశాలు కల్పించడం తమ బాధ్యత అని, వాటిని అందిపుచ్చుకుని యువత ఎదగాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. "విశాఖ ఉక్కును కాపాడింది ఎన్డీయే ప్రభుత్వం. రైల్వే జోన్‌ను రియాలిటీగా మార్చింది మేము. పేదరికం లేని సమాజం, ఆర్థిక అసమానతలు తగ్గడమే మా లక్ష్యం" అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, 'స్వచ్ఛాంధ్ర'లో భాగస్వాములు కావాలని కోరారు. "2047 నాటికి 'వికసిత భారత్'తో దేశం ప్రపంచంలో నంబర్ వన్ అవుతుంది. అదే సమయంలో 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంతో మన రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం. ప్రపంచంలోనే తెలుగు జాతిని అత్యంత శక్తివంతమైన జాతిగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిదీ" అని పిలుపునిస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, నారాయణ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మరోసారి యూరప్ పర్యటనకు జగన్..
# షరతులతో సీబీఐ కోర్టు అనుమతి

అమరావతి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. ఆయన విదేశీ పర్యటనకు హైదరాబాద్ నాంపల్లిలోని సీబీఐ ప్రత్యేక కోర్టు షరతులతో కూడిన అనుమతి మంజూరు చేసింది. కుటుంబ సమేతంగా యూరప్‌లోని తన కుమార్తెల వద్దకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు, 15 రోజుల పర్యటనకు సమ్మతి తెలిపింది. న్యాయస్థానం ఆదేశాల ప్రకారం... అక్టోబర్ 1 నుంచి నవంబర్ 30వ తేదీల మధ్య 15 రోజుల వ్యవధిలో జగన్ యూరప్ పర్యటనను పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. అయితే పర్యటనకు బయల్దేరే ముందు సమగ్ర ప్రయాణ ప్రణాళికను కోర్టుకు, సీబీఐ అధికారులకు సమర్పించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. విదేశీ పర్యటనలో అందుబాటులో ఉండే ఫోన్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ వివరాలను దర్యాప్తు సంస్థకు తప్పనిసరిగా అందించాలని కోర్టు కీలక షరతులు విధించింది.

# వరంగల్ ఎయిర్‌పోర్టుకు మంచి పేరు సూచించండి

మొదటి పేజి తరువాయి

వరంగల్ విమానాశ్రయం సాధించటంపై దృష్టి సారించలేదని విమర్శించారు. విమానాశ్రయం భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్లు కేటాయించడంతో పాటు.. అవసరమైన భూమిని సేకరించి ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాకు అప్పగించడంతో క్షేత్రస్థాయిలో కల రూపుదిద్దుకుంటోందన్నారు. ఇది కేవలం విమానాశ్రయం మాత్రమే కాదని.. పరిశ్రమలు, పర్యాటకం, విద్య, ఉద్యోగాలు, పెట్టుబడులకు కొత్త గేట్‌వే అని సీఎం అభివర్ణించారు. అభివృద్ధి చెందుతున్న, అనుసంధానించబడిన తెలంగాణకు కొత్త చిహ్నంగా నిలవనున్న వరంగల్ మామునూరు విమానాశ్రయం నుంచి ప్రయాణించేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మామునూరు విమానాశ్రయం ఏర్పాటుకు చేపడుతున్న చర్యలు కీలక దశకు చేరుకున్నాయి. అనుమతుల దగ్గర నుంచి భూసేకరణ, సాంకేతిక పరమైన పరిశీలన దశలను దాటుకొని నిర్మాణ పనులను మూడు ప్యాకేజీలుగా చేపట్టేందుకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్ణయించింది. ఇప్పటికే రెండు ప్యాకేజీల పనులకు వేర్వేరుగా టెండర్లు పిలిచి ప్రక్రియను పూర్తి చేసిన విషయం తెలిసిందే. విమానాశ్రయం నిర్మాణాలు జరిగే ప్రాంగణం 953 ఎకరాల చుట్టూ ప్రహరీ నిర్మాణం తొలి ప్యాకేజీలో చేపట్టనున్నారు. రన్‌వే, ఆవరణలో పార్కింగ్, సీవరేజ్ వ్యవస్థ నిర్మాణ పనులను రెండో ప్యాకేజీలో ప్రతిపాదించారు. ఇక ఆఖరు ప్యాకేజీ పనులైన టెర్మినల్ భవనం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, ఫైర్ స్టేషన్, విద్యుత్తు సబ్‌స్టేషన్ నిర్మాణాలను రూ.213.59 కోట్లతో చేపట్టనున్నారు. ఈ పనులకు సంబంధించి తాజాగా టెండర్లు పిలిచి నవంబరు నాటికి పూర్తయ్యేలా కార్యాచరణను సిద్ధం చేశారు. డిసెంబరులో శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయనున్నట్లు ఏఏఐ వర్గాల ద్వారా తెలిసింది.

## ఇది ప్రకృతి తెచ్చిన కరవు కాదు,
## ముమ్మాటికీ కాంగ్రెస్ మార్క్ కరవు: హరీశ్‌రావు

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చినవి కావని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ అసమర్థత వల్ల ఏర్పడిన కాంగ్రెస్ మార్క్ కరవు అని ఆయన ఆరోపించారు. కృష్ణా జలాలు వినియోగంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆయన ధ్వజమెత్తారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, ఈ ఏడాది శ్రీశైలం నుంచి 84 టీఎంసీల నీటిని వినియోగించుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పేర్కొనడం పచ్చి అబద్ధమని కొట్టిపారేశారు. వాస్తవానికి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పటివరకు కేవలం 8 టీఎంసీల నీటిని మాత్రమే మళ్లించారని ఆయన స్పష్టం చేశారు. కల్వకుర్తి పథకంలోని ఐదు మోటార్లలో కేవలం రెండే పని చేస్తుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గత మూడేళ్లలో కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) గణాంకాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ 718 టీఎంసీల నీటిని వినియోగించుకోగా, తెలంగాణ కేవలం 216 టీఎంసీలకే పరిమితమైందని ఆయన వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే అత్యంత తక్కువ స్థాయిలో కృష్ణా జలాలను వినియోగించుకోవడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. "నీళ్లు అందుబాటులో ఉన్నాయి, ఎత్తిపోసేందుకు మోటార్లు సిద్ధంగా ఉన్నాయి. అయినప్పటికీ నీటిని మళ్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది. అందుకే ఇది కాలం తెచ్చిన కరవు కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరవు" అని ఆయన ఎద్దేవా చేశారు. ఏపీ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు, వెలిగొండ ప్రాజెక్టుల ద్వారా అక్రమంగా నీటిని తరలించుకుపోతున్నా, తెలంగాణ ప్రభుత్వం మౌనంగా ఉండటం దారుణమని దుయ్యబట్టారు.

## గత ప్రభుత్వ అసమర్థత వల్లే కాళేశ్వరం కూలింది

హైదరాబాద్: వచ్చే వర్షాకాలం నాటికి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకువస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఎల్‌నినో నేపథ్యంలో ప్రభుత్వం తాగునీటికి తొలి ప్రాధాన్యం ఇస్తోందని.. ఆ తర్వాత ప్రాజెక్టుల్లో నిల్వలు, ఇతర అవసరాలు పరిగణనలోకి తీసుకుని సాగుకు నీరు అందిస్తామని ప్రకటించారు. నాటి భారాస ప్రభుత్వ వైఫల్యమే రైతుల కష్టాలకు కారణమని, పదేళ్లలో రూ.1.8 లక్షల కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం, రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలు చేపట్టినా ఒక్కటీ ఉపయోగంలోకి రాలేదన్నారు. ఎల్‌నినోపై శుక్రవారం శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. "పదేళ్లు పరిపాలించిన భారాస ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థత వల్ల కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయింది. చరిత్రలోనే అతిపెద్ద తప్పిదం తుమ్మిడిహెట్టికి రూ.11 వేల కోట్లు ఖర్చు పెట్టిన తర్వాత ప్రాజెక్టు నిర్మాణాన్ని అక్కడ నుంచి మేడిగడ్డకు మార్చడం. ఫలితంగా రూ.34 వేల కోట్లతో పూర్తయ్యే దానికి రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టారు. ఈ ప్రాజెక్టుల పునాదులను నిపుణుల కమిటీ పరిశీలించి అనేక లోపాలు ఉన్నట్లు గుర్తించింది. మేడిగడ్డ మాదిరిగానే అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల పునాదులూ నిర్మించారని తేలింది. అందుకే అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వీటికి మరమ్మతులు చేసే బాధ్యతను ఐఐటీ బాంబేకు అప్పగించాం. తుమ్మిడిహెట్టితోపాటు పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి, కొడంగల్ ఎత్తిపోతలు, దేవాదుల తదితర ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలోనే పూర్తిచేస్తాం. 48.58 లక్షల ఎకరాల ఆయకట్టు, తాగునీరు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రణాళికలు రూపొందిస్తున్నాం. వచ్చే ఏడాది జులై వరకు తాగునీటి అవసరాలు పరిగణనలోకి తీసుకుంటున్నాం. నదుల్లో ప్రవాహం ఉన్నప్పటికీ, ఆ నీటిని దిగువకు వదిలేస్తున్నారంటూ భారాస నాయకులు చేస్తున్న ప్రచారం అబద్ధం. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రానికి రావాల్సిన నీటి హక్కులపై మరింత బలంగా వాదనలు వినిపిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే గోదావరిలో అత్యధికంగా రికార్డు స్థాయిలో 2025-26లో 340 టీఎంసీలు, కృష్ణాలో 2024-25లో 286 టీఎంసీలు వినియోగించాం. ఈ ఏడాది జూన్ 1 నుంచి శ్రీశైలంలో ఏపీ 52 టీఎంసీలు తీసుకుంటే, తెలంగాణ 84 టీఎంసీలు... నాగార్జునసాగర్‌లో ఏపీ 17.2 టీఎంసీలు తీసుకుంటే.. తెలంగాణ 23.6 టీఎంసీలు తీసుకుంది" అని ఉత్తమ్ తెలిపారు.

## రూ.20 వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించాలి

హైదరాబాద్: 'ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. 25% లోటు వర్షపాతం నమోదైంది. గత ఏడాది 1.39 కోట్ల ఎకరాల్లో పంటలు సాగు కాగా... ఈసారి అది 1.23 కోట్ల ఎకరాలకు తగ్గింది. జలాశయాల్లో నీరు కూడా తక్కువగా ఉంది. విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగింది. ఈ పరిస్థితుల్లో ఉపశమన చర్యలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఆర్థిక సహాయం అందించాలి. ఎల్‌నినో పరిస్థితులను క్షేత్రస్థాయిలో అంచనా వేసేందుకు నిపుణుల బృందాన్ని రాష్ట్రానికి పంపించాలి' అని శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఎల్‌నినో ప్రభావంపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరిగింది. చివరగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానమిచ్చారు. కేంద్రం సహాయాన్ని కోరుతూ ఆయన తీర్మానాన్ని ప్రవేశపెట్టగా... దానికి సభ్యులందరూ ఏకగ్రీవంగా మద్దతు పలికినట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. భట్టి మాట్లాడుతూ... రాష్ట్రంలో సాగు, తాగునీటి అవసరాలకు రూ.20 వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించాలని విన్నవించారు. వీబీ జీరాంజీ కింద అదనంగా పనిదినాలు కల్పించాలని, కూరగాయల సాగుకు ఆర్థికంగా సహాయం అందించాలని, అదనంగా 1,500 మెగావాట్ల విద్యుత్‌ను కేటాయించాలని, జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి కింద తగిన సహాయం మంజూరు చేయాలని ఆయన కోరారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేశామని, అందుకే 2026 ఏప్రిల్ నుంచే వ్యవసాయ వర్సిటీతో సమీక్షలు నిర్వహించి ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. 27 మంది సభ్యుల కమిటీని ఏర్పాటు చేసి.. సూచనలు ఇచ్చామన్నారు. వచ్చే ఏడాది వరకు ఎల్‌నినో ప్రభావం ఉంటుందని అంచనాలు ఉన్నందున... తాగునీటికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 808 టీఎంసీల సామర్థ్యానికి ఇప్పుడు 465 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందన్నారు. 35 జలాశయాల్లో నీటిమట్టాన్ని రోజూ పర్యవేక్షిస్తున్నామని, సింగూరుపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగుతోందన్నారు. సింగూరులో 12 టీఎంసీలకు 4.45 టీఎంసీలే ఉందని, ఈ నీరు 75 రోజులకే సరిపోతుందని పేర్కొన్నారు. వర్షపాతం లోటు.. విద్యుత్‌పై తీవ్రప్రభావం చూపుతోందని, వర్షం లేక ఉక్కపోత కొనసాగితే.. విద్యుత్ వినియోగం పెరుగుతుందని చెప్పారు. అటు మోటార్లు.. ఇటు ఇళ్లలో విద్యుత్ అవసరాలు పెరుగుతున్నాయని, సెప్టెంబరు 9న విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 19,543 మెగావాట్లకు చేరుకుందని, గత ఏడాది అదేరోజు కంటే 4 వేల మెగావాట్లు అదనమన్నారు. ఇంత డిమాండ్ ఉన్నా.. రైతులకు, గృహావసరాలకు, పరిశ్రమలకు సరఫరా కొనసాగిస్తున్నామన్నారు.

శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక
జనరల్ న్యూస్
ఆదివారం - 20 - సెప్టెంబర్ - 2026

## నార్పల మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ పోలింగు కేంద్రాల తుది జాబితా విడుదల

మండల పరిషత్, తహసిల్దార్, పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శన

ఓటర్లు వివరాలు సరిచూసుకోవాలి : మండల ఎన్నికల అధికారి



నార్పల,సెప్టెంబర్ 19 రిపోర్టర్:-రాబోయే మండల పరిషత్ ప్రాంతీయ నియోజకవర్గ,జిల్లా పరిషత్ ప్రాంతీయ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణలో భాగంగా నార్పల మండల పరిధిలోని పోలింగు కేంద్రాల తుది జాబితాను అధికారికంగా విడుదల చేసినట్లు మండల ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.ఓటర్ల సౌకర్యార్థం మరియు పారదర్శకత కోసం ఈ తుది జాబితాను నార్పల మండల పరిషత్ కార్యాలయం,తహసిల్దార్ కార్యాలయం,మరియు మండలంలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల నందు ప్రజల పరిశీలన కోసం ప్రచురించినట్లు ఆయన పేర్కొన్నారు.శింగనమల నియోజకవర్గ పరిధిలోని నార్పల మండల ఓటర్లు,రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు పోటీ చేసే అభ్యర్థులు ఆయా కార్యాలయాలను సందర్శించి,తమ పోలింగు కేంద్రాల వివరాలను సరిచూసుకోవాల్సిందిగా కోరారు.

## గ్రామ పారిశుధ్యంలో ప్రజలు భాగస్వాములు కావాలి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు

పారిశుద్ధ్యం,నీటి సంరక్షణ,పచ్చదనంతోనే ఆరోగ్యం

నార్పలలో ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు



నార్పల,సెప్టెంబర్ 19 -మన గ్రామాన్ని ఆదర్శ పారిశుద్ధ్య గ్రామంగా మార్చుకోవడానికి ప్రజలంతా భాగస్వాములు కావాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు కోరారు.మండల పరిధిలోని నార్పల గ్రామంలో శనివారం పారిశుద్ధ్య పనులను ఆయన పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పారిశుధ్యంతోపాటు గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పరిశుభ్రత,నీటి సంరక్షణ,పచ్చదనం పరిరక్షణతోనే ప్రజలంతా ఆరోగ్యంగా జీవించగలరని,పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మానవాళి మనుగడ సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రకృతి విపత్తుల నుండి సురక్షితంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది,గ్రామ సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా తలారి చిరంజీవి నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది



,సెప్టెంబర్ 19 ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా తలారి చిరంజీవిని నూతన కమిటీ వేయడం జరిగింది చిరంజీవి మాట్లాడుతూ నేను ఎన్నో ఉద్యమాలు చేసినందుకు నన్ను దృష్టిలో ఉంచుకొని నాకు పదవి ఇచ్చిన రాష్ట్ర ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాసులు మాదిగ ఎమ్మార్పీఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు తెన్నేటి కిషోర్ మాదిగ లకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ నాకు ఇచ్చిన ఈ పదవికి నేను అన్ని విధాల ముందుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఏ సమస్య వచ్చినా పోరాడి వారికి న్యాయం చేస్తానని నా ప్రాణం ఉన్నంతవరకు నేను గతంలో ఏ ఉద్యమాలు చేశాను ఆ ఉద్యమాలకు నేను న్యాయం చేసి ఎస్సీ ఎస్టీ బీసీలకు సంక్షేమ పథకాలు అయితేనేమి పెన్షన్లు అయితేనేమి ఎస్ సి మాదిగలకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వచ్చే రుణాలను సకాలంలో అందేలా అధికారులతో మాట్లాడి పార్టీ నాయకులతో రుణాలు అందేలా చూస్తానని అందని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు కూడా చేసి అయినా కూడా ప్రజలకు ప్రతి ఒక్క సమస్యను నా సమస్యగా పని చేయిస్తానని పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ నాకు ఈ పదవిని నా భుజాలపై మోపిన రాష్ట్ర నాయకులకు జాతీయ అధ్యక్షులు తెన్నేటి కిషోర్ మాదిగకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ పుత్రిక వీడియో వారికి తెలియజేయడం జరిగింది

## ఎంఎస్ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా సో దనపల్లి



,సెప్టెంబర్ 19 సుమన్ ఏకగ్రీవ ఎన్నిక ఎమ్మెస్సార్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా సుమన్ను ఏకగ్రీవంగా నూతన కమిటీ వేయడం జరిగింది సుమన్ మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ పదవికి నేను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు న్యాయం చేసేలా కృషి చేస్తానని ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ శ్రీనివాస మాదిగ ఎమ్మార్పీఎస్ఎస్ జాతి అధ్యక్షులు పెన్నేటి కిషోర్ మాదిగ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ నేను గతంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో ఎన్నో ఉద్యమాలు చేసి ధర్నాలు వ్యాలీలు నా తోటి కుల జాతి వారికి ప్రాణాలకు వెనకాడకుండా కలెక్టర్ ముట్టడి ఆర్డిఓ ఆఫీస్ ముట్టడి ఎమ్మార్వో ఆఫీస్ నాతోటి మాదిగ బిడ్డలకు ఇల్లు లేని నిరుపేదలకు పెన్షన్ దారులకు డప్పు కళాకారులకు పెన్షన్లు అందేలా చాలా కృషి చేసి నందుకు నన్ను గుర్తించి ఈ పదవి నాకు అప్పగించిన రాష్ట్ర నాయకులకు జాతీయ నాయకులకు నాతోటి కమిటీ నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ పత్రికా మీడియా వారికి తెలియజేయడం జరిగింది

## నవ వధువుకు బంగారు తాళిబొట్టు, పట్టు వస్త్రాలు పంపిణీ వినాయక చవితి అన్నదానానికి, బియ్యం, ఆయిల్ డబ్బాలు పంపిణీ చేసిన, కందుల నాగరాజు,

గంట్ల శ్రీనుబాబు.



విశాఖపట్నం సెప్టెంబర్ -19జిల్లా ఇంచార్జ్.కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్, విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు సేవలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి.32 వ వార్డు పరిధి మాత్రమే కాకుండా దక్షిణ నియోజకవర్గం అన్ని ప్రాంతాలలో తన సేవా కార్యక్రమాలను విస్తరించారు.ప్రతి గడపగడపకు నేరుగా వెళ్లి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకోవడమే కాకుండా, 24 గంటలలోనే ఆ సమస్యల పరిష్కారానికి చొరవ చూపిస్తున్నారు.అటు కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తూనే మరో పక్క 32వ వార్డు అభివృద్ధికి కూడా అహర్నిశలు పనిచేస్తూ వస్తున్నారు.ఈ క్రమంలో అల్లిపురం నేరెళ్ల కోనేరు ప్రాంతంలోని తన



కార్యాలయంలో 36వ వార్డు రంగ రీజు వీధి ప్రాంతానికి చెందిన నవ వధువు పి.విజయకు బంగారు తాళిబొట్టు, పట్టు వస్త్రాలు పసుపు కుంకుమ అందజేశారు.అలాగే 32 వార్డులో నిర్వహిస్తున్న వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేస్తున్న అన్నదాన కార్యక్రమానికి మూడు పందిళ్ల నిర్వాహకులకు బియ్యం బస్తాలు, ఆయిల్ డబ్బాలను అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు సహాయం చేయడంలో తాను ఎప్పుడూ ముందు ఉంటానని చెప్పారు. ప్రజలకు మంచి చేసేందుకు తాను ఎంత దూరమైనా వెళ్తానని తెలియజేశారు.దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సహకారంతో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో తాను మరిన్ని మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు.అటు కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నట్లు చెప్పారు.అలాగే 32 వార్డులోనే కాకుండా దక్షిణ నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో తన సేవా కార్యక్రమాలను నిర్విరామంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు.జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ డాక్టర్ కందుల నాగరాజు స్ఫూర్తిదాయక సేవలను కొనియాడారు.ఇతరులకు సహాయం చేయడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు.ఎంతోమందికి ఎన్నో విధాలుగా ఆయన సహాయ సహకారాలు అందించారని ప్రశంసించారు.ఆయన ఒక గొప్ప మానవతావాదని అన్నారు.సహాయ కోసం ఈ సమయమైనా ఆయన ఇంటి తలుపు తప్పితే ఒక అన్నలా నేను ఉన్నానంటూ ముందుకు వచ్చి,సహాయం చేయడంలో ఆయనకు ఆయనే సాటి కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్ కే ఎమ్ ఎల్ ట్రస్టీ గరికిన ఎల్లయ్య, కె.కృష్ణ, పి.నీలబాబు, కె.మనోహర్,చిన్ని అప్పారావు,కె.అప్పారావు, వి.శ్రీను, సిహెచ్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రమేష్ పై అమర్నాథ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు.

బీజేపీ జిల్లా అధ్యక్షులు పరశురామరాజు.




విశాఖపట్నం సెప్టెంబర్ -19జిల్లా ఇంచార్జ్. అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ పై అమర్నాథ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పరశురామరాజు నిర్వహించిన పత్రికా సమావేశంలో ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ అనకాపల్లి ఎంపీ సి ఎం రమేష్ పై వైసీపీ నాయకుడుగుడివాడ అమర్నాథ్ వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదు. అనవసర అవ్వాక్కులు చెవ్వాక్కులు మాట్లాడవద్దు.నైతికత లేకపోవడమే వైసీపీ నేతల అర్హత.గుడివాడ అమర్నాథ్ ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి.అమర్నాథ్ టీడీపీ నుంచి వచ్చారు..టీడీపీ నుంచి కార్పొరేటర్ గెలిచి ఇప్పుడు వైసీపీ లోకి వచ్చి మాట్లాడుతున్నారు.అనకాపల్లి లో అమర్నాథ్ చేసిన అవినీతి అంతా బయట పడుతోంది.గుడివాడ అమర్నాథ్ ను అనకాపల్లిలో,గాజువాక లో తరిమేశారు. నేరుగా మింది అమర్నాథ్ ఇంటి దగ్గర నిరసన తెలుపుతాం. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తండ్రి వై ఎస్ ఆర్ ను ఢీ కొట్టిన వ్యక్తి సి ఎం రమేష్ . అమర్నాథ్ లాంటి వ్యక్తుల వల్ల యువత రాజకీయాల్లోకిరావాలంటే సిగ్గు పడుతున్నారు. మరో సారి ఈలాంటి నీచ రాజకీయాలు చేయొద్దని గుడివాడ అమర్నాథ్ ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కన్వీనర్ టి కోటేశ్వరరావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కిష్టారావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాల పంపిణీ జిల్లా చరిత్రలో సువర్ణ అధ్యాయం

జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్.




విశాఖపట్నం, సెప్టెంబర్ 19జిల్లా ఇంచార్జ్. విశాఖపట్నం జిల్లాలో పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ చేపట్టిన ఇళ్ల పట్టాలు, కన్వేయన్స్ డీడుల పంపిణీ కార్యక్రమం జిల్లా చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పేర్కొన్నారు. శనివారం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 19,33,852.66 చదరపు గజాల విస్తీర్ణంలో సుమారు 400 ఎకరాల భూమిని క్రమబద్ధీకరించి, మొత్తం 28,445 మంది లబ్ధిదారులకు రూ.8,874 కోట్ల విలువైన ఇళ్ల స్థల పట్టాలు, కన్వేయన్స్ డీడ్లు అందిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన జీవోలు 296, 388, 84, 30, 45 ప్రకారం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థల పట్టాలు, కన్వేయన్స్ డీడుల పంపిణీకి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. విశాఖపట్నం ఈస్ట్లో 6,555, వెస్ట్లో 5,093, నార్త్లో 2,601, పెందుర్తిలో 2,851, గాజువాకలో 6,134, భీమిలిలో 5,211 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతున్నట్లు తెలిపారు. రెగ్యులరైజేషన్ స్కీమ్-2025 కింద జీవో 30 ద్వారా 11,783 దరఖాస్తులను స్వీకరించి, క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం అర్హత సాధించిన లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేపడుతున్నట్లు గుర్తు చేశారు. అదేవిధంగా జీవో 45 కింద గాజువాక రెవెన్యూ గ్రామ పరిధిలో 943 దరఖాస్తులకు ఆమోదం లభించినట్లు చెప్పారు. పట్టా కేవలం ఒక కాగితం కాదని, అది ఒక కుటుంబానికి భరోసా, ఇంటిపై హక్కు, భవిష్యత్పై నమ్మకమని కలెక్టర్ పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలుస్తోందని తెలిపారు. సొంతింటి కలను నిజం చేసే దిశగా పట్టాల పంపిణీ ఒక కీలక ముందడుగని అన్నారు.విశాఖపట్నం అభివృద్ధిలో పరిశ్రమలు, ఐటీ రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇప్పటికే 31 ఐటీ సంస్థలకు భూములు కేటాయించగా, రూ.1.40 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు, 1.36 లక్షలకు పైగా ఉపాధి అవకాశాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. డేటా సెంటర్లు, ఎంఎస్ఎంఈలతో పాటు ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విశాఖను గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు, పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ విభాగాలు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. గత ఏడాది నిర్వహించిన పార్టనర్షిప్ సమ్మిట్ను విజయవంతంగా నిర్వహించిన స్ఫూర్తితో, ఈ ఏడాది కూడా సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఎంవీపీ రైతుబజార్ ను సందర్శించిన మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే వంశీకృష్ణ.



విశాఖపట్నం, సెప్టెంబర్ 19 జిల్లా ఇంచార్జ్.నగరంలోని ఎంవీపీ కాలని రైతుబజార్ను శనివారం పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సందర్శించారు. రైతుబజార్ లో ఏర్పాటు చేసిన పౌర సరఫరాల శాఖ రాయితీ బియ్యం కౌంటర్ ను వారు తనిఖీ చేశారు. అప్పటికే కౌంటర్ వద్ద బియ్యం కొనుగోలు చేస్తున్న వినియోగదారులతో మాట్లాడి బియ్యం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. మంచి నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరకు వినియోగదారులకు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. రైతుబజార్ లో రైతులు, వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా వారు అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంయుక్త సంచాలకులు పి. సుధాకర్, ఉప సంయుక్త సంచాలకులు శ్రీనివాస కిరణ్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ, డీఎస్ఓ భాస్కరరావు, డీఎం సృజన, జనసేన నాయకులు, కార్యకర్తలు, రైతుబజార్ రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి పట్టణంలో శిశురక్షణ ఆసుపత్రి అద్భుతమై చికిత్స అందింపచెసి ప్రాణానికి పునర్జన్మనిచ్చిన శిశురక్ష ఆసుపత్రి వైద్యులను అభినందించిన జగ్గారెడ్డి



సంగారెడ్డి జిల్లా : (ప్రతినిధి) 2026 సెప్టెంబర్ 19 శనివారం శిశు రక్ష ఆసుపత్రి లో వైద్యులు ఇలాంటి అరుదైన చికిత్స అందించి పసిబిడ్డ ప్రాణాలు వైద్యులను అభినందించిన జగ్గారెడ్డి సంగారెడ్డి పట్నంలోని. అదే విధంగా నెలలు నిండకముందే పుట్టిన తమ బాబు ఆరోగ్యం అత్యంత విషమంగా ఉందని జగ్గారెడ్డి వద్దకు వచ్చిన తల్లిదండ్రులుకేవలం 980 గ్రాముల బరువు ఉండటంతో పాటు లంగ్స్ కూడా డెవలప్ కాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేసిన తల్లిదండ్రులువెంటనే ఆ పసిబిడ్డను సంగారెడ్డిలోని శిశురక్ష చిల్డ్రన్స్ ఆసుపత్రిలో చేర్పించిన జగ్గారెడ్డి.50 రోజులపాటు చికిత్స అందించి బిడ్డకు పునర్జన్మ నిచ్చిన శిశురక్ష ఆసుపత్రి వైద్యులుఆరోగ్యం గణనీయంగా మెరుగుపడి 980 గ్రాముల బిడ్డ ప్రస్తుతం 1.6కిలోల బరువుకు చేరిందిఈ విషయం తెలిసి స్వయంగా ఆసుపత్రికి వచ్చి శిశురక్ష ఆసుపత్రి డాక్టర్లను యాజమాన్యాన్ని అభినందించిన. జగ్గారెడ్డిసంగారెడ్డిలో ఇలాంటి అరుదైన చికిత్స అందించి పసిబిడ్డ ప్రాణాలు కాపాడటం గొప్ప విషయమని తెలిపిన జగ్గారెడ్డి సంగారెడ్డి పట్టణంలోని శిశురక్ష చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్లు అరుదైన చికిత్స అందించి. నవజాత శిశువు ప్రాణాలను కాపాడారు. నెలలు నిండకముందే కేవలం 980 గ్రాముల బరువుతో జన్మించిన శిశువుకుపునర్జన్మనిచ్చారు. ఊపిరితిత్తులు డెవలప్ కాకపోవడంతో పాటు కిడ్నీలుపనిచేయకపోవడంతో డయాలసిస్ చేయాల్సి వచ్చింది. వెంటిలేటర్ పై శిశువును ఉంచి విజయవంతంగా చికిత్స అందించారు. 50 రోజుల చికిత్స తర్వాత ఆ పసి బిడ్డ బరువు 1.6 కిలోలకు పెరిగింది.ఆసుపత్రికి వెళ్లి అభినందించిన జగ్గారెడ్డిఅత్యంత విషమంగా ఆరోగ్య పరిస్థితి ఉన్న నవజాత శిశువును శిశురక్ష ఆసుపత్రి డాక్టర్లు బతికించారని తెలుసుకున్న జగ్గారెడ్డి స్వయంగా అక్కడికి వెళ్లారు. నవజాత శిశువును చూసి డాక్టర్లను ఆసుపత్రి



యాజమాన్యాన్ని అభినందించారు. హైదరాబాద్ కి వెళ్లాల్సిన అవసరం లేకుండా సంగారెడ్డి లోనే అత్యాధునిక వైద్య సేవలు అందించి పసిబిడ్డకు ప్రాణం పోసిన తీరును ఆయన ప్రశంసించారు. శిశు రక్ష ఆసుపత్రి డాక్టర్లు ఆ శిశువును కంటికి రెప్పలా కాపాడి ఆ తల్లిదండ్రుల కళ్ళల్లో సంతోషం నింపారని ఆయన వివరించారు.సగం బిల్లు మాత్రమే తీసుకున్న ఆసుపత్రి యాజమాన్యం50 రోజుల చికిత్స కు గాను దాదాపు నాలుగు లక్షల పైగా బిల్లు అయింది. శిశువు తల్లిదండ్రులు రెండు లక్షల వరకు చెల్లించారు. మిగతా మొత్తాన్ని తాను చెల్లిస్తానని జగ్గారెడ్డి తెలిపారు. కానీ ఆసుపత్రి యాజమాన్యం బిల్లులో సగం మినహాయింపు ఇచ్చింది.

## మునిపల్లి మండల్ లోని బుదేరా ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన డిఐఈఓ సర్వంతోట శ్రీనివాస్



సంగారెడ్డి జిల్లా : 2026 సెప్టెంబర్ 19 శనివారం సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం మదనపల్లి మండలంలోని బుదేరా ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన డి ఐ ఈ ఓ సర్వం తోట శ్రీనివాస్ అదే విధంగా తరగతి గదిలేని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని సూచించారు అనంతరం డిఐఓ గా బాధ్యతలు స్వీకరించిన సర్వంతోట శ్రీనివాసరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల బృందంని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా డిఐఈఓ సర్వంతోట శ్రీనివాస్ వారు ఉదెర ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి ఉపన్యాసక బృందానికి అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. ప్రభుత్వ జూనియర్ కాళాశాలలో బుధిలలో పనిచేస్తున్న కాలశాల ప్రిన్సిపాల్ వారు సర్వం తోట శ్రీనివాస్ సంగారెడ్డి జిల్లా డిఏఈఓ గా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం తర్వాత మొట్ట మొదటిసారిగా బుదేరా ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి. సిబ్బంది విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లాకు మార్గదర్శకంగా ఉండాలని ఎక్కడ పని చేస్తున్న అధ్యాపక అధ్యాపకేతర గ్రంథం అందరు తోటి ఐకమత్యంగా విద్యార్థుల ఉన్నతి కోసం నిర్వర్మంగా కృషి చేస్తారని విద్యార్థులు అందరూ ఇష్టంగా చదివి అత్యుత్తమ ఫలితాలు తీసుకురావాలని విద్యార్థిని విద్యార్థులను కోరారు. అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎల్ సుధాకర్ వారిని నియమించారు వారి ఆధ్వర్యంలో సమిష్టి కృషితో కళాశాలలో ఉత్తమ ఫలితాల కోసం పనిచేయాలని డిఐఈఓ సర్వంతోట శ్రీనివాస్ వారి కోరారు. సంగారెడ్డి జిల్లా డిఐఈఓ గా బాధ్యతలు స్వీకరించిన సర్వంతోట శ్రీనివాస్ వారిని కలశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం అదేవిధంగా విద్యార్థులు ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఈ సందర్భంగా కాలశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎల్ సుధాకర్ వారిని డిఐఓ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిజిఎల్ఏ 711 రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముద్దం సిద్ధారెడ్డికి మారుతి ఉదయ ప్రసాద్ కాటి అంబయ్య టి సంజయ్ జి రమేష్ సలవత్ రవికుమార్ సిహెచ్ రవి ఎస్ అనుమహిత వై శ్రావణ్ కుమార్ మన్నె రమేష్ జి కవిత కె హితేంద్రనాథ్ విధంగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భీమిలి సీఐ జి. దివాకర్ యాదవ్ ఆధ్వర్యంలో

**5 బెల్ట్ షాపులపై భీమిలి పోలీసుల మెరుపు దాడులు, 43 అక్రమ మద్యం బాటలు స్వాధీనం.**



విశాఖపట్నం సెప్టెంబర్ - ఆర్.కే జిల్లా ఇంచార్జ్.విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బగ్చి ఆదేశాల మేరకు, డీసీపీ పర్యవేక్షణలో, భీమిలి సీఐ జి. దివాకర్ యాదవ్ ఆధ్వర్యంలో భీమిలి పోలీసులు ఈరోజు బెల్ట్ షాపులపై మెరుపు దాడులు నిర్వహించారు. భీమునిపట్నం మండలం, చిన్న ఉప్పాడ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న చెన్నా రమేష్, తండ్రి లేట్ ఎల్లయ్య, 30 సం.లు, చేపల ఉప్పాడ లో అదుపులోకి తీసుకొని 5 మద్యం బాటిల్స్ స్వాధీనం. నిడిగట్టు గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న గుజ్జు నూకాలమ్మ, భర్త లేట్ రాములు, 62 సం.లు, నిడిగట్టు ను అదుపులోకి తీసుకొని 5 మద్యం బాటిల్స్ స్వాధీనం భీమునిపట్నం ఎగువపేటలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న పెద్దిరెడ్డి వెంకట రమణ, తండ్రి, వెంకటరావు, 50 సం.లు, ఎగువపేట ను అదుపులోకి తీసుకొని 10 మద్యం బాటిల్స్ స్వాధీనం. సిటీనగర్ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న జీరు ఈశ్వర్ ఎల్లమరెడ్డి, తండ్రి అక్కులరెడ్డి, 46 సం.లు, సిటీనగర్ ను అదుపులోకి తీసుకొని 13 మద్యం బాటిల్స్ స్వాధీనం. చిప్పాడ గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బోర సరస్వతి, భర్త రామరెడ్డి, 66 సం.లు, చిప్పాడ ను అదుపులోకి తీసుకొని 10 మద్యం బాటిల్స్ స్వాధీనం.మొత్తం 43 మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకొని, 5 కేసులు నమోదు చేయడమైనది. అక్రమ మద్యం విక్రయాలపై దాడులు కొనసాగుతాయని సిఐ తెలిపారు.

## స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో ప్రజల భాగస్వామ్యం పెరగాలి : ప్రత్తిపాటి

**ప్రజా చైతన్యంతోనే రాష్ట్రంలో స్వచ్ఛత, శుభ్రత.**

**నివాసాలతో పాటు.. పరిసరాల్ని శుభ్రంగా ఉంచుకోవడం ప్రజల బాధ్యత**

**చిలకలూరిపేట పట్టణంలోని మార్కెట్ వద్ద ఉన్న చెత్తను తొలగించిన ప్రత్తిపాటి**

**పారిశుధ్య కార్మికులతో కలిసి వ్యర్థాలు తొలగించి, వారితో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే**

చిలకలూరిపేట : సెప్టెంబర్ 19జిల్లా ప్రతినిధి:-ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక గొప్ప ఆశయంతో




చేపట్టిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం విజయవంతంలో ప్రజల భాగస్వామ్యం పెరగాలని, ప్రజా చైతన్యమే సమాజాన్ని, రాష్ట్రాన్ని శుభ్రపరుస్తుందని శాసనసభ్యులు ప్రత్తిపాట పుల్లారావు పేర్కొన్నారు.ప్రతి నెలా మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన పారిశుధ్య కార్మికులతో కలిసి చిలకలూరిపేట పట్టణంలోని మార్కెట్ వద్ద ఉన్న చెత్తను తొలగించారు. కుప్పలుగా వేసిన కూరగాయలు, పండ్ల వ్యర్థాలను స్వయంగా తొలగించిన ప్రత్తిపాటి..అనంతరం ప్రజలు, పారిశుధ్య కార్మికులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన



విలేకరులతో మాట్లాడారు.చంద్రబాబు చేపట్టి ప్రతి కార్యక్రమంలో, ప్రజా ప్రయోజనాలు, రాష్ట్రాభివృద్ధి.అభివృద్ధి, సంక్షేమంతో పాటు.. ప్రజా రోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అధిక ప్రాముఖ్యత ఇస్తున్నారని, దానిలో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తూ, ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబు చేపట్టి ప్రతి కార్యక్రమం.. ప్రతి ఆలోచనలో ప్రజల ప్రయోజనాలు, రాష్ట్రాభివృద్ధి ముడిపడి ఉంటాయని, దానికి ప్రత్యక్ష నిదర్శనమే స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. తమ నివాసాలతో పాటు.. చుట్టూ ఉండే పరిసరాలు, రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రజల కనీస బాధ్యతని, దానిపై వారు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ నాయకులు కొత్త కోటేశ్వరరావు, ముల్లా కరిముల్లా, మురకొండ మల్లిబాబు, పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, టీడీపీ నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి కుంభకోణాల నుంచి జగన్ ఎప్పటికీ తప్పించుకోలేరు : ప్రత్తిపాటి

2 వేల కోట్లతో జల్ జీవన్ మిషన్, అమృత్ పథకాల పనులు : లావు

2019-24 మధ్య జరిగిన స్కామ్ లన్నీ బయటకు వస్తాయి.: ప్రత్తిపాటి.

జగన్ అవినీతిలో భాగస్వాములైన వారు అప్రూవర్లుగా మారడానికి సిద్ధమవుతున్నారు : ప్రత్తిపాటి

మద్యం స్కామ్ సూత్రధారులు, పాత్రధారులు ఎవరూ తప్పించుకోలేరు : ప్రత్తిపాటి.

రెడ్ బుక్ అని, కక్షసాధింపులని ప్రభుత్వాన్నినిందించినంత మాత్రాన అవినీతిపరులు తప్పించుకోలేరు : ప్రత్తిపాటి

2029 ఎన్నికల్లోనూ కూటమిపార్టీలదే విజయం : ప్రత్తిపాటి

మూడు పార్టీల సమిష్టి పోరాటం.. తిరుగులేని విజయంతో మరోసారి వైసీపీకి నిరాశే : ప్రత్తిపాటి

జల్ జీవన్, అమృత్ పథకాల పరిధిలో రూ.2వేలకోట్లతో పనులు ప్రారంభించాం : లావు

25న చిలకలూరిపేట-నరసరావుపేట జాతీయరహదారి పనులకు శంకుస్థాపన : లావు

రాష్ట్రానికి రూ.7 వేల కోట్ల జీ రామ్ జీ నిధులు : లావు





చిలకలూరిపేట రూరల్ : సెప్టెంబర్ 19(భారత్ న్యూస్),జిల్లా ప్రతినిధి:-ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ సహకారంతో చిలకలూరిపేట నియోజకవర్గానికి 7 పంచాయతీ భవనాలు మంజూరయ్యాయని, ఒక్కో భవనాన్ని రూ.32 లక్షలతో నిర్మిస్తున్నామని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. నాదెండ్ల మండలం అమీన్ సాహెబ్ పాలెంలో రూ.32 లక్షల పంచాయతీ రాజ్ నిధులతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి, ఎంపీ లావు శనివారం సంయుక్తంగా ప్రారంభించారు. అనంతరం వారు గోవిందాపురంలో టీడీపీ సీనియర్ నాయకులు దివంగత నేత, గుత్తా వెంకటేశ్వర్లు విగ్రహాన్ని ఆవిష్కరించి విలేకరులతో మాట్లాడారు.2019-24 కుంభకోణాలన్నీ ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి: ప్రత్తిపాటిజగన్ . వైసీపీనేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని, అడ్డగోలుగా అవినీతికి పాల్పడ్డారని, ఆ కుంభకోణాలన్నీ ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. మద్యం కుంభకోణంలో ప్రమేయమున్న వారు అప్రూవర్లుగా మారడానికి, జైళ్లకు వెళ్లడానికి సిద్ధమయ్యారని, మిగిలిన కుంభకోణాల్లోనూ పాత్రధారులు, సూత్రధారులైన వారు ఎప్పటికీ తప్పించుకోలేరని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. కాలమే సమాధానం చెబుతుందనేలా జగన్ దోపిడీలు బహిర్గతం అవుతున్నాయన్నారు. చేసిన అవినీతి, దుర్మార్గాలు ప్రజలకు తెలియకుండా కప్పిపుచ్చుకోవడానికే జగన్.. వైసీపీనేతలు అవాస్తవాలు, అబద్ధాలతో ప్రభుత్వాన్ని నిందిస్తున్నారన్నారు. వైసీపీనేతల ఆశల్ని ప్రజలే నిర్వీర్యం చేస్తారు..జగన్...వైసీపీనేతలు ఎప్పటికీ తప్పించుకోలేరని, ప్రజల దృష్టిలో వారు ఎప్పటికీ దోషులేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. 2029లో అధికారంలోకి వస్తున్నామని వైసీపీనాయకులు పగటి కలలు కంటున్నారని, వారి ఆశల్ని ప్రజలే నిర్వీర్యం చేస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ కూటమిపార్టీలదే విజయమని, వైసీపీని ఎక్కడికి పంపించాలో ప్రజలకు తెలుసని ప్రత్తిపాటి తెలిపారు. రూ.2వేల కోట్లతో జల్ జీవన్, అమృత్ పథకాల పనులు : ఎంపీ లావుఅమీన్ సాహెబ్ పాలెంలో రూ.32లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటితో కలిసి ప్రారంభించామని, పట్టణాలు, గ్రామాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించే జల్ జీవన్ మిషన్ పనులు వేగంగా జరుగుతున్నాయని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు.జలజీవన్ మిషన్, అమృత్ పథకాల పరిధిలో రూ.2 వేలకోట్లతో పార్లమెంట్ వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులు చేపట్టినట్టు ఎంపీ తెలిపారు. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాకే ఎన్నికలకు వెళ్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు హామీని నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. చిలకలూరిపేట-నరసరావుపేట జాతీయ రహదారి నిర్మాణ పనులకు 25న శంకుస్థాపన చేయనున్నట్టు చెప్పిన లావు.. మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేల సమక్షంలో కార్యక్రమం జరుగుతుందన్నారు. పొలాలకు వెళ్లే రోడ్లను అభివృద్ధి చేయాలని ప్రజల నుంచి వినతులు వస్తున్నాయని, ఆ పనులు కూడా త్వరలోనే చేపడతామని ఎంపీ స్పష్టంచేశారు. జీ రామ్ జీ పథకం కింద ఏపీకి రూ.7వేలకోట్ల నిధులు మంజూరు అయ్యాయని, గ్రామాల అభివృద్ధి కోసమే కేంద్రం ఆ నిధుల్ని కేటాయించిందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, టీడీపీ జయప్రసాద్, పునాటి కోటేశ్వరరావు, పునాటి సుధీర్, గుర్రం నాగ పూర్ణచంద్రరావు, గుర్రం ఉపేంద్ర, వెంకయ్య చౌదరి, వజ్జ సింగయ్య, రంగనాథుల నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నందం రామారావును పరామర్శించిన ప్రముఖులు



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రప్రభ దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్, నవలా రచయిత నందం రామారావును పలువురు రాజకీయ, సామాజిక ప్రముఖులు శనివారం పరామర్శించారు. ఇటీవల ఆయన కుమార్తె నందం పద్మావతి (48) ఆకస్మికంగా మృతి చెందడంతో తీవ్ర విషాదంలో ఉన్న రామారావు కుటుంబాన్ని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొనకళ్ల జగన్నాధరావు (బుల్లయ్య), టీడీపీ నేత బత్తిన దాసు రామారావును అయన అల్లుడు కుమ్మరి గుంట రమేష్, రామారావు కుమారుడు శ్రీనివాస్ (దూరదర్శన్) ని పరామర్శించారు. పద్మావతి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.అదేవిధంగా మచిలీపట్నం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) నందం రామారావును పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట 1వ డివిజన్ ఇన్చార్జి జోగి చిరంజీవి, గాజుల భగవాన్ తదితరులు కిట్టు వెంట వచ్చారు . ఈ సందర్భంగా రామారావు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కోరారు.నందం రామారావుతో ఉన్న సుదీర్ఘ జర్నలిస్టు, సాహిత్య అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ పలువురు



ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. పద్మావతి ఆకస్మిక మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రభ దినపత్రిక ఆర్ఎం పి. హరిబాబు, కృష్ణాజిల్లా బ్రాంచ్ మేనేజర్ కొండవీటి సురేష్, కృష్ణా బ్యూరో చీఫ్ అంగడాల రాంప్రసాద్, జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## లంబోదర యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు గణనాధుని దర్శించుకుని మండలి వెంకట్రామ్ పూజలు



కోడూరుశ్రీ వార్త న్యూస్కోడూరు: కోడూరు ప్రధాన కూడలిలో లంబోదర యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం కమిటీ ప్రతినిధుల ఆహ్వానం మేరకు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసి గణనాధుని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు ఆయనను సత్కరించారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న యువకులను వెంకట్రామ్ అభినందించారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన జరిగిందికార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు మర్రె గంగయ్య, టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, సొసైటీ చైర్మన్ పూతబోయిన



కరుణ కుమార్, జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, మాజీ డీసీ వైస్ చైర్మన్ కాగిత రామారావు, పార్టీ నాయకులు బచ్చు వెంకటేష్, అప్పికట్ల వినోద్, బడే సాయిబాబు, బడే కృష్ణ, యలవర్తి చంటి, పరిసే వెంకటేశ్వరరావు, యలవర్తి ఆది, పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు, యువకులు, కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రేమికుల దినోత్సవం స్పెషల్.. ప్రేమ యాత్రలకు ఇవే బెస్ట్ డెస్టినేషన్స్..!

ప్రేమికుల దినోత్సవం అంటేనే ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే ఆత్మీయ అనుబంధాన్ని వేడుక చేసుకోవడం. ఈ ఏడాది వాలెంటైన్స్ డే శనివారం రావడంతో.. సెలవుల గురించి ఆలోచించకుండా ఒక చిన్నపాటి విహారయాత్రను ప్లాన్ చేసుకోవచ్చు. కొందరు ముందే రిజర్వేషన్లు చేసుకుని సిద్ధంగా ఉంటే.. మరికొందరు ఆఫీసు పనుల ఒత్తిడిలోపడి ప్లానింగ్ను ఆఖరి నిమిషం వరకూ వాయిదా వేస్తుంటారు. మీరుకూడా ఆ లాస్ట్ మినిట్ లిస్టో ఉన్నారా? అయినా కంగారేం లేదు! సాధారణంగా వాలెంటైన్స్ డే సందర్భంగా పాపులర్ టూరిస్ట్ ప్రాంతాలన్నీ రద్దీగా ఉంటాయి. కాబట్టి తర్వాతి వీకెండ్ వరకైనా ప్లాన్ చేయండి. రొటీను భిన్నంగా





కాస్త ప్రశాంత తను, కొత్తదనాన్ని ఇచ్చే ఈ ప్రదేశాల్లో బిలేటెడ్ ప్రేమికుల దినోత్సవం జరుపుకోండి.

### కలర్‌ఫుల్ కేరళ :

ప్రకృతి ఒడిలో సేదతీరాలని అను కునే జంటలకు వాయనాడ్ ఒక స్వర్గధామం. దట్ట మైన అడవులు, ఎత్తయిన కొండలు, రకరకాల వన్య ప్రాణులతో ఈ ప్రాంతం పర్యాటకులను మంత్రము గ్ధులను చేస్తుంది. ముఖ్యంగా ఇక్కడి నియోలిథిక్ కాలం నాటి పురాతన గుహలు, అందమైన రిసార్టులు మీ వీకెండ్ను మరింత కలర్ ఫుల్గా మారుస్తాయి. ప్రకృతి ప్రేమికులకు వాయనాడ్ ఫస్ట్ ఛాయిస్ అవుతుంది.



### సుగంధాల గుబాళింపు:

మీకు కొండలు, పచ్చని ప్రకృతి అంటే ఇష్టమా? అయితే కూర్గ్ ను మించిన మరో ఆప్షన్ లేదు. పశ్చిమ కనుమల్లోని ఈ అందం మైన ప్రాంతంలో ఎటుచూసినా కాఫీ తోటలు, సుగంధ ద్రవ్యాల గుబాళింపులు మీకు స్వాగతం పలుకుతాయి. ఇక్కడి హోమ్ స్టేలు, లగ్జరీ రిసార్టులు మీ ట్రిప్పు మరింత రొమాంటిక్ గా మారుస్తాయి. స్థానిక వంటకాలను రుచి చూస్తూ జలపాతాలు హోరులో మీ భాగస్వామితో గడిపే సమయం మర్చిపోలేని జ్ఞాపకంగా మిగిలిపోతుంది.

### కొత్త లోకం:



మీకు వైట్ వాలెంటైన్స్ డే జరుపుకోవా లని ఉందా? చుట్టూ మంచు కురుస్తుంటే, ఆ మంచులో మీ ప్రియమైన వారితో గడపాలని అను కుంటున్నారా? అయితే వెంటనే అరుణాచల్ ప్రదేశ్ లోని తవాంగ్కు టికెట్స్ బుక్ చేసుకోండి. మంచుతో కూడిన పర్వత శిఖరాలు, నిశ్శబ్దంగా ఉండే లోయలు ప్రేమికులకు ఒక అద్భుతమైన అనుభూ తిని ఇస్తాయి. ఇక్కడి పురాతన బౌద్ధ మఠాలు చూస్తుంటే వేరే ప్రపంచంలో ఉన్నామనే భావన కలుగుతుంది.

# పర్యావరణానికి ఎంతో మేలు చేసే ప్లానెటరీ హెల్త్ డైట్.. అసలేంటిది.. దీన్ని ఎలా పాటించాలి..?



ఈట్-లాన్సెట్ డైట్ లేదా ప్లానెటరీ హెల్త్ డైట్ అనేది ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా భూమి సహజ వనరులను రక్షించేందుకు రూపొందించిన శాస్త్రీయ ఆహార విధానం. 2019లో 16 దేశాలకు చెందిన 37 మంది నిపుణులు కలిసి ఈ డైట్‌ను రూపొందించారు. 2050 నాటికి 10 బిలియన్ జనాభాకు ఆహారం అందించడంలో పర్యావరణానికి నష్టం కలగకుండా ఉండటం దీని ప్రధాన లక్ష్యం. ఈ డైట్ కఠినమైన నియమాలపై ఆధారపడినది కాదు. వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా మార్చుకునే విధంగా ఉంటుంది. ఇందులో కూరగాయలు, పండ్లు, సంపూర్ణ ధాన్యాలు, పప్పులు, గింజలు ప్రధాన భాగంగా ఉంటాయి. అలాగే పాలు, గుడ్లు, మాంసం వంటి వాటిని చాలా పరిమితంగా మాత్రమే తీసుకోవాలని ఈ డైట్ సూచిస్తుంది. సాధారణంగా పురుషులకు రోజుకు సుమారు 2,500 కేలరీలు, మహిళలకు 2,000 కేలరీలు సూచిస్తారు. ప్లానెటరీ హెల్త్ డైట్ అనేది ప్రపంచవ్యాప్తంగా అనుసరించదగిన రిఫరెన్స్ డైట్‌గా పరిగణించబడుతుంది. ఇది భిన్న ప్రాంతాలు, సంస్కృతులకు అనుగుణంగా మార్పులు చేసుకునే అవకాశం ఇస్తుంది. ముఖ్యంగా మొక్కల ఆధారిత ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలని, జంతు ఆధారిత ఆహారాన్ని తగ్గించాలని సూచిస్తుంది.డైట్ ప్లాన్

### ఏయే ఆహారం ఎంత తీసుకోవాలి..

ఈ డైట్‌లో ఆహారం ఎంత మోతాదులో తీసుకోవాలో కూడా సూచించబడుతుంది. రోజుకు కనీసం 300 గ్రాముల కూరగాయలు, 200 గ్రాముల పండ్లు తీసుకోవాలి. సంపూర్ణ ధాన్యాలు సుమారు 232 గ్రాములు తీసుకోవడం ద్వారా శరీరానికి స్థిరమైన శక్తి లభిస్తుంది. అలాగే పప్పులు 75 గ్రాములు, గింజలు 50 గ్రాములు, ఆరోగ్యకరమైన నూనెలు 40 గ్రాములు తీసుకోవాలి. పాలు, గుడ్లు, చేపలు, చికెన్ వంటి ప్రోటీన్ ఆహారాలను మాత్రం పరిమితంగా తీసుకోవాలి. రోజుకు 250 గ్రాముల పాలు, గుడ్లు ఒకరోజు విడిచి ఒకటి, చేపలు లేదా చికెన్ 29 గ్రాములు మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎర్ర మాంసం (రెడ్ మీట్) కేవలం 14 గ్రాములకే పరిమితం చేయాలి. అదనపు చక్కెర 31 గ్రాములకు మించకూడదు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ భూమి, నీటి వనరులను భారీగా వినియోగిస్తూ, గ్రీన్ హౌస్ వాయువులను అధికంగా విడుదల చేస్తున్నారు. ఈ డైట్‌ను అనుసరించడం ద్వారా పర్యావరణంపై పడే ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో ఎర్ర మాంసం వినియోగం 80-90% వరకు తగ్గించాల్సిన అవసరం ఉంది.

### అనేక లాభాలు..

ప్లానెటరీ హెల్త్ డైట్ అనుసరించడం వల్ల ఆరోగ్యపరమైన అనేక లాభాలు ఉన్నాయని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా దీర్ఘకాలిక వ్యాధులను తగ్గించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు అధికంగా ఉండటం వల్ల శరీరంలో వాపు, ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. వ్యాధుల బారిన పడే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. హార్వర్డ్ పరిశోధన ప్రకారం, ఈ డైట్‌ను క్రమంగా పాటించడం వల్ల ముందస్తు మరణ ప్రమాదం సుమారు 30% వరకు తగ్గుతుంది. గుండె వ్యాధులు, క్యాన్సర్, స్ట్రోక్, డయాబెటిస్ వంటి వ్యాధుల ప్రమాదం కూడా తగ్గుతుంది. ప్రపంచవ్యాప్తంగా సంవత్సరానికి 11 మిలియన్ మరణాలను నివారించవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు. ఈ డైట్ గుండె, మెదడు ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలోనూ సహాయపడుతుంది. మొక్కల ఆధారిత ఆహారాలు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. అలాగే మెదడు పనితీరును కాపాడి మతిమరుపు సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఈ డైట్ ఉపయోగకరంగా ఉంటుంది. ఫైటోకెమికల్స్, విటమిన్లు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల శరీరానికి రక్షణ లభిస్తుంది. ప్రాసెస్డ్ ఫుడ్స్, రెడ్ మీట్ తగ్గించడం ద్వారా క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుంది.రెస్టారెంట్ సమీక్షలు

### పర్యావరణ పరిరక్షణ కూడా..

పర్యావరణ పరిరక్షణలో కూడా ఈ డైట్ కీలక పాత్ర పోషిస్తుంది. గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారాలను 29% వరకు తగ్గించడమే కాకుండా, ఎరువుల వినియోగాన్ని 21% వరకు తగ్గిస్తుంది. వ్యవసాయ భూమి అవసరాన్ని కూడా 51% వరకు తగ్గించే సామర్థ్యం ఉంది. ప్లానెటరీ హెల్త్ డైట్ అనేది ఆరోగ్యానికి, పర్యావరణానికి సమతుల్యమైన పరిష్కారం. సరైన ఆహార ఎంపికల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా భూమిని కూడా రక్షించవచ్చు. అయితే ఈ డైట్‌ను అనుసరించే ముందు వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా వైద్యుల సలహా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# వేసవిలో శరీరానికి ఐరన్ లభించాలంటే.. ఈ ఆహారాలను తీసుకోవాలి..

ఇనుము మనిషి శరీరానికి అత్యంత అవసరమైన ఖనిజం. ఇది హిమోగ్లోబిన్ తయారీలో కీలక పాత్ర పోషిస్తుంది. హిమోగ్లోబిన్ రక్తం ద్వారా ఆక్సిజన్‌ను శరీరమంతా చేరవేయడానికి సహాయపడుతుంది. శరీరంలో ఇనుము సరిపడినంత ఉండటం వల్ల శక్తి స్థాయిలు, మెదడు పనితీరు మెరుగ్గా ఉంటాయి. ఇనుము లోపం వల్ల అనీమియా అనే సమస్య ఏర్పడుతుంది. ఈ సమస్య భారతీయ మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. దీని వల్ల అలసట, బలహీనత, రోగనిరోధక శక్తి తగ్గడం వంటి సమస్యలు వస్తాయి. అలాగే శరీరంలోని పలు ముఖ్యమైన ప్రక్రియలకు కూడా ఇనుము అవసరం. ఇనుము స్థాయిని పెంచుకోవడానికి సరైన ఆహారం తీసుకోవడం అత్యంత ప్రభావవంతమైన మార్గం. ఆహారాల్లో హీమ్ ఐరన్ (జంతు ఆహారాల్లో), నాన్-హీమ్ ఐరన్ (మొక్కల ఆహారాల్లో) అనే రెండు రకాల ఐరన్ లభిస్తాయి. ఈ రెండింటినీ సమతుల్యంగా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన ఇనుము అందుతుంది. వేసవిలో ఐరన్ ను అందించే అనేక భారతీయ ఆహారాలు మనకు అందుబాటులో ఉన్నాయి.

### దానిమ్మ పండ్లు, బీట్ రూట్..

వేసవిలో ఐరన్ ను పెంచుకోడానికి దానిమ్మ పండు మంచి ఎంపిక. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, ఇనుము, ఫైబర్, పొటాషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జీర్ణక్రియను సులభతరం చేయడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. పాలకూర కూడా ఇనుముకు మంచి వనరు. ఇది నాన్-హీమ్ ఐరన్ కలిగి ఉండటంతో శరీరానికి ఉపయోగపడుతుంది. దీనిని సలాడ్లు, పప్పు లేదా స్మూతీల రూపంలో తీసుకోవచ్చు. బీట్‌రూట్ రక్త ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇది రెడ్ బ్లడ్ సెల్స్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది. వేసవిలో దీన్ని సలాడ్ లేదా రైతా రూపంలో తీసుకోవచ్చు. పప్పులు, శనగలు వంటి ఆహారాలు కూడా మంచి ఐరన్ వనరులు. ఇవి శాకాహారులకు ఉత్తమమైన ఎంపికగా నిలుస్తాయి, రోజువారీ ఆహారంలో సులభంగా చేర్చుకోవచ్చు. పుచ్చకాయలో ఇనుము తక్కువగా ఉన్నప్పటికీ, వేసవిలో శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో ఇది ఎంతో ఉపయోగపడుతుంది. ఇది దాహాన్ని తీర్చడంలో కూడా సహాయపడుతుంది. బెల్లం సహజంగా ఇనుము అందించే ఆహారం. చక్కెరకు బదులుగా కొద్దిగా బెల్లం తీసుకోవడం వల్ల శరీరానికి కొంత ఇనుము లభిస్తుంది. అయితే దీనిని మితంగా మాత్రమే తీసుకోవాలి.



### మునగ ఆకులు, విటమిన్ సి..

మునగలో ప్లాంట్-బేస్డ్ ఐరన్ అధికంగా ఉంటుంది. ఇందులో విటమిన్ సి కూడా ఉండటంతో ఐరన్ శోషణను మెరుగుపరుస్తుంది. అందువల్ల ఇది ప్రత్యేకంగా ఉపయోగకరమైన ఆహారమని చెప్పవచ్చు. ఇవే కాకుండా గింజలు, విత్తనాలు, పూర్తి ధాన్యాలు, చేపలు, డ్రై ఫ్రూట్స్ కూడా ఐరన్ మంచి వనరులుగా పరిగణించబడతాయి. ఈ ఆహారాలను తీసుకోవడంతోపాటు ఐరన్ శోషణను మెరుగుపరచడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. హీమ్, నాన్-హీమ్ ఐరన్ రెండింటినీ కలిపి తీసుకోవడం మంచిది. అలాగే విటమిన్ సి ఉన్న ఆహారాలను ఐరన్ ఉన్న భోజనంతో తీసుకుంటే శరీరం ఐరన్‌ను సులభంగా గ్రహిస్తుంది. అదేవిధంగా టీ, కాఫీ, కాల్షియం వంటి పదార్థాలను ఐరన్ ఉన్న భోజనంతో కలిసి తీసుకోవడం నివారించాలి, ఎందుకంటే ఇవి ఐరన్ శోషణను తగ్గిస్తాయి. వేసవిలో ఈవిధంగా సరైన ఆహారం, మంచి అలవాట్ల ద్వారా శరీరంలో ఇనుము స్థాయిని సులభంగా పెంచుకోవచ్చు. ఇది ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

## పేరెంటింగ్

# ఏఐతో... ఆటలొద్దు!

పిల్లలు ఏడుస్తారు, నవ్వుతారు, బుంగమూతి పెట్టి అలుగుతారు... వారికంటూ స్నేహితులు ఉంటారు. వారితో తమదైన భాషలో మాట్లాడుతుంటారు. ఇప్పుడు ఆ పిల్లల ప్రపంచంలోకి ఏఐ టాయ్స్ వచ్చాయి. ఫ్రెండ్‌తో మాట్లాడినట్లే పిల్లలు వాటితో మాట్లాడుతున్నారు. నవ్వుతున్నారు. తమకు ఏమనిపిస్తుందో చెబుతున్నారు...

వినడానికి ఇది బాగానే ఉంది కానీ... ఏ.ఐ. బొమ్మల ప్రభావం పిల్లలపై మంచిది కాదని చెబుతున్నారు పరిశోధకులు. సహజమైన బాల్యాన్ని, భావోద్వేగాలను 'ఏఐ బొమ్మలు' హరించకుండా జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు... ఫ్రెండ్‌లాగా సంభాషించడం నుంచి భావోద్వేగాలు గ్రహించడం వరకు ఏఐ బొమ్మలు పిల్లలకు చేరువ అవుతున్నాయి. ఏఐ--ఆధారిత బొమ్మలు వినగలవు. అర్థం చేసుకోగలవు. ఏదైనా అడిగితే సమాధానాలు ఇవ్వగలవు. దీంతో అవి అపురూపంగా అనిపిస్తాయి. అయితే పిల్లలపై ఏఐ బొమ్మల ప్రభావం ఏ రకంగా ఉంటుంది అనే దానిపై జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ప్రతికూలతల గురించి చెప్పుకోవాలంటే.... పిల్లల భావోద్వేగాలకు సంబంధించి ఏఐ బొమ్మలు అతిగా స్పందిస్తుంటాయి. మితిమీరిన సానుభూతి చూపుతుంటాయి. ఒక నిమిషం విచారంగా, మరు నిమిషం సంతోషంగా ఉండగలిగే పిల్లలకు ఇది అవసరం లేదు అంటున్నారు నిపుణులు.

### సహజత్వం లేకుండా....

'పిల్లలకు ఏఐ బొమ్మలు తోడుగా ఉండే మాట వాస్తవమే అయినా, వివిధ సందర్భాలలో స్పందించడానికి సంబంధించి వాటి ఉద్దేశాలను అర్థం చేసుకోవడం కష్టం' అంటున్నారు నిపుణులు. 'ఏఐ ఆధారిత బొమ్మల కొత్త ట్రెండ్ ఆందోళన కలిగిస్తోంది' అంటుంది లండన్‌లోని డిజైన్ కంపెనీ 'మోరమా' వ్యవస్థాపకురాలు, యూకే డిజైన్ కౌన్సిల్ సభ్యురాలు జో బర్నార్డ్. మానవ సంబంధాలకు భిన్నంగా ఏఐ బొమ్మ ఫ్రెండ్స్ ఎప్పుడూ సహనంగా, స్నేహంగా ఉండేలా డిజైన్ చేశారు. 'ఏఐ బొమ్మలలో సహజ స్పందన లేక?ోవడం వల్ల, వాస్తవ ప్రపంచాన్ని పిల్లలు అర్థం చేసుకోలేరు. మీరు ఒక చాట్‌బాట్‌తో ఎంత దారుణంగా ప్రవర్తించినా, అది మిమ్మల్ని అభిమానిస్తుంది. కాని వాస్తవ ప్రపంచంలో అలా ఉండదు కదా!' అంటుంది జో బర్నార్డ్.

### ఇలా అయితే... చాలా కష్టం

సహజత్వం లోపించిన సంభాషణల వల్ల పిల్లలకు భావోద్వేగపరమైన నష్టాలతో?టు, మేధోవికాసం (కాగ్నెటివ్ ఎఫర్ట్)పై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. నిరంతరం పిల్లలతో సంభాషించేలా ఏఐ టాయ్స్‌ను రూ?ందించారు. దీనివల్ల పిల్లలలో ఆధారపడే తత్త్వం పెరిగే ప్రమాదం ఉంది. దాని బారి నుండి వారిని బయటికి తీసుకురావడం చాలా కష్టం అవుతుంది.

### వికటిస్తుందా?

ఒక వస్తువును ఎలా డిజైన్ చేస్తారనే దానిపైనే మనం దానితో ఎలా వ్యవహరిస్తామనేది ఆధారపడి ఉంటుంది. ఈ తరానికి సంబంధించి ఏఐ బొమ్మల కంపెనీలు 'ఆకర్షణీయత'కే పెద్ద పీట




వేశాయి. అయితే ఆ ఆకర్షణీయ విధానం పిల్లల అవసరాలకు విరుద్ధంగా ఉంటుంది. ఏఐ బొమ్మల మార్కెట్ వేగంగా విస్తరిస్తున్నప్పటికీ, కంపెనీలు మరిన్ని ఫీచర్‌లు, సామర్థ్యాలను జోడించడానికి ?ోటీ పడుతున్నప్పటికీ, అది వికటించే ప్రమాదం ఉందని చెబుతున్నారు నిపుణులు.

### గాబో గందరగోళం!

మూడేళ్ల పిల్లల కోసం ఎన్నో ఏఐ బొమ్మలు మార్కెట్‌లో ఉన్నాయి. అయితే ప్రీ--స్కూల్ పిల్లలపై ఏఐ సాంకేతిక ప్రభావం గురించి చాలా తక్కువ పరిశోధన జరిగింది. తాజా విషయానికి వస్తే...అయిదేళ్ల లోపు పిల్లలపై ఏఐ బొమ్మల ప్రభావం ఎంత ఉంటుంది అనే దానిపై తొలిసారిగా ఒక అధ్యయనం నిర్వహించింది కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయ బృందం. ఈ నేపథ్యంలో పిల్లల కోసం రూ?ందించిన ఏఐ--ఆధారిత బొమ్మలకు సంబంధించి కఠినమైన నియంత్రణ అవసరం అని చెబుతున్నారు పరిశోధకులు. తమ అధ్యయనంలో భాగంగా మూడు నుండి అయిదు సంవత్సరాల వయస్సు గల కొద్దిమంది పిల్లలు 'గాబో' అనే ఏఐ బొమ్మతో ఎలా వ్యవహరిస్తారో పరిశీలించారు. 'గాబో' అనేది వాయిస్--యాక్టివేటెడ్ ఏఐ చాట్‌బాట్. ప్రీ--స్కూలు పిల్లలు దానితో మాట్లాడేలా, ఆటలు ఆడే విధంగా రూ?ందించారు. తమ అధ్యయనంలో భాగంగా 'గాబో' భాష, సంభాషణలకు సంబంధించిన నైపుణ్యాలను పరీక్షించారు. పిల్లలు 'గాబో'తో మాట్లాడడానికి తరచుగా ఇబ్బందిపడడాన్ని గమనించారు. పిల్లలు, పెద్దవారి గొంతుల మధ్య తేడాని 'గాబో' గుర్తించలేక?ోయింది. ఒక పిల్లవాడు బొమ్మతో 'నువ్వంటే నాకు ఇష్టం' అని చెప్పినప్పుడు అది అర్థం లేని సమాధానం ఇచ్చింది. పిల్లవాడి మాటకు 'థ్యాంక్యూ' లేదా 'నాకు కూడా నువ్వంటే ఇష్టం'లాంటి మాటలేవో వాడాలి. అలా కాకుండా...'మీరు ఎలా ముందుకు వెళ్లాలనుకుంటున్నారో నాకు తెలియజేయండి' అని స్పందించింది ఆ ఏఐ బొమ్మ. మూడేళ్ల చిన్నారి 'నాకు బాధగా ఉంది' అనే భావం వ్యక్తీకరించే మాట మాట్లాడినప్పుడు... 'నేను సంతోషంగా ఉండే చిన్న రోబోట్‌ని. ఈ సరదాను కొనసాగిద్దాం. మనం తర్వాత దేని గురించి మాట్లాడుకుందాం?' అని ఆ చిన్నారిని అడిగింది బొమ్మ.

### ఈ సమయంలో కరెక్ట్ కాదు

'పిల్లలు సామాజిక విషయాలను తెలుసుకునే అభివృద్ధి దశలో జనరేటివ్ ఏఐ అవుట్‌పుట్ గందరగోళంగా ఉంటోంది' అంటున్నారు పరిశోధకులు. 'గాబో వంటి బొమ్మలు పిల్లల మాటలు, భావాలను తప్పుగా అర్థం చేసుకోవచ్చు' అంటున్నారు అధ్యయన సహ రచయిత డాక్టర్ ఎమిలీ. సంవత్సర కాలం ?ాటు ఏఐ బొమ్మల పనితీరును, పిల్లలపై వాటి ప్రభావాన్ని అధ్యయనం చేసిన తరువాత...'అయిదేళ్ల లోపు పిల్లల కోసం విక్రయించే ఏఐ బొమ్మలు సైకలాజికల్ సేఫ్టీని అందిస్తున్నాయని నిర్ధారించడానికి నియంత్రణ సంస్థలు వెంటనే చర్యలు తీసుకోవాలి' అని కోరుతున్నారు పరిశోధకులు. 'ఏఐ బొమ్మలను తల్లిదండ్రులు పర్యవేక్షించడానికి వీలుగా, అందరికీ కనిపించే ప్రదేశాలలో ఉంచాలి. గోప్యతా విధానాలను (ప్రైవసీ ?ాలసీ) జాగ్రత్తగా చదవాలి' అని స్టడీ రి?ోర్ట్ తల్లిదండ్రులకు సూచించింది.

### నిజ ప్రపంచం వర్సెస్ సాంకేతిక ప్రపంచం

పిల్లల ఆలోచన విధానంపై ఏఐ ప్రభావం ఆందోళన కలిగిస్తుంది. ఏఐ సాధనాలపై అతిగా ఆధారపడడం వల్ల మేధోపరమైన కృషి తగ్గుతుంది అంటున్నారు విశ్లేషకులు. 'ఏఐ బొమ్మలపై అతిగా ఆధారపడితే పిల్లల మెదడులోని భాగాలు అభివృద్ధి చెందడం ఆగి?ోతాయి' అని హెచ్చరిస్తున్నారు. నిజ ప్రపంచం సంక్లిష్టమైనది, అనూహ్యమైనది. మనుషులు తమ జీవితానుభవాల ద్వారా ఎలా మసలుకోవాలో నేర్చుకుంటారు. దీనికి విరుద్ధంగా ఏఐ పరిమితమైన సమాచారంతో పనిచేస్తుంది. 'ఒక పిల్లవాడి చుట్టూ ఉన్న అన్ని రకాల భావోద్వేగాలను ఏఐ బొమ్మలు అందుకోలేవు. దాని ప్రతిస్పందనలు అసంపూర్ణంగా, అనుచితంగా ఉంటాయి. ఇది తప్పుడు మార్గదర్శకత్వానికి దారి తీయడమే కాకుండా సృజనాత్మకంగా ఆలోచించడాన్ని తగ్గించవచ్చు, స్వతంత్రంగా సమస్య పరిష్కారానికి ఆలోచించే అవకాశాలను తగ్గించవచ్చు' అంటుంది జో బర్నార్డ్.

# రవి అస్తమించినా సౌర కాంతులు!



సాధారణంగా సూర్యుడు అస్తమిస్తే సోలార్ ప్లాంట్ల పని ముగిసిపోతుంది. కానీ చైనాలోని గోబీ ఎడారిలో ఉన్న దున్‌హువాంగ్ సోలార్ ప్లాంట్‌ను చూస్తే అది నిజం కాదనిపిస్తుంది. నిప్పులు కురిపించే ఎడారి ఎండను ఒడిసిపట్టి రాత్రి వేళ కూడా విద్యుత్తును ఉత్పత్తి చేస్తూ ఈ ప్లాంట్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. దాదాపు 12,000 భారీ అద్దాలతో నిర్మితమైన ఈ ప్రాజెక్టు పునరుత్పాదక ఇంధన రంగంలో ఒక సరికొత్త విప్లవమని ప్రముఖ వ్యాపారవేత్త హర్ష్ గోయెంకా తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

### ఏమిటీ ప్లాంట్ ప్రత్యేకత?

ఈ ప్లాంట్ మనం చూసే సాధారణ ఫోటోవోల్టాయిక్ ప్యానెళ్లతో పనిచేసేది కాదు. దీన్ని 'మోల్టెన్ సాల్ట్ కాన్సంట్రేటెడ్ సోలార్ పవర్' (సీఎస్‌పీ) ప్లాంట్ అని పిలుస్తారు. దీని నిర్మాణం చూస్తే మధ్యలో ఒక భారీ టవర్, దాని చుట్టూ వేల సంఖ్యలో అద్దాలు అమర్చి ఉంటాయి. ఇక్కడ ఉన్న 12,000 అద్దాలు సూర్యుడు కదులుతున్న దిశకు అనుగుణంగా వాటికి అవే పొజిషన్‌ను సర్దుబాటు చేసుకుంటాయి. ఇవి సూర్యరశ్మిని పరావర్తనం చెందించి సరిగ్గా 260 మీటర్ల ఎత్తున్న సెంట్రల్ టవర్‌పైకి కేంద్రీకరిస్తాయి. ఆ టవర్ పైభాగంలో ఉండే రిసీవర్‌లో 'ద్రవ ఉప్పు'(మోల్టెన్ సాల్ట్) ఉంటుంది. అద్దాల నుంచి వచ్చే తీవ్రమైన వేడి వల్ల ఈ ఉప్పు సుమారు 565 డిగ్రీ సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రతకు చేరుకుంటుంది.

### రాత్రి పూట విద్యుత్తు ఎలా సాధ్యం?

ఈ ప్లాంట్‌లోని అసలైన మ్యాజిక్ ఇక్కడే ఉంది. పగటిపూట వేడెక్కిన ఈ ద్రవ ఉప్పును భారీ ఇన్సులేటెడ్ ట్యాంకుల్లో నిల్వ చేస్తారు. ఈ ఉప్పు తనలోని వేడిని చాలా కాలం పాటు కోల్పోదు. సూర్యుడు లేని సమయంలో లేదా రాత్రి వేళల్లో ఈ వేడి ఉప్పును ఉపయోగించి నీటిని ఆవిరిగా మారుస్తారు. ఆ ఆవిరి ద్వారా టర్బైన్లను తిప్పి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. తద్వారా 24 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా సాధ్యమవుతుంది. ఈ టవర్ ద్వారా ఏటా సుమారు 390 మిలియన్ కిలోవాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. ఏటా సుమారు 3.5 లక్షల టన్నుల కార్బన్ ఉద్గారాలను దీని ద్వారా తగ్గిస్తున్నారు.

### భవిష్యత్తుకు మార్గదర్శి

ప్రపంచం ప్రస్తుతం శిలాజ ఇంధనాల నుంచి స్వచ్ఛమైన ఇంధనం వైపు మళ్లుతోంది. బ్యాటరీ స్టోరేజ్ ఖరీదైన వ్యవహారంగా ఉన్న తరుణంలో 'మోల్టెన్ సాల్ట్' ద్వారా ఉష్ణాన్ని నిల్వ చేయడం అనేది అత్యంత చౌకైన, సమర్థవంతమైన మార్గం. దున్‌హువాంగ్ ప్రాజెక్టు కేవలం చైనాకే కాదు, ఎడారి ప్రాంతాలు ఎక్కువగా ఉన్న భారత్ వంటి దేశాలకు కూడా ఒక గొప్ప అవకాశం అని కొందరు సూచిస్తున్నారు.

## అమిత్ షాకు అస్వస్థత.. హోటల్‌లోనే చికిత్స!



బెంగళూరు: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అస్వస్థకు గురయ్యారు. ఈ రోజు ( శనివారం) ఉదయం ఆయన అనారోగ్యంతో ఉండడంతో ఆసుపత్రి ప్రారంభోత్సవానికి హాజరుకాలేకపోయారు. అమిత్‌షా రాక కోసం ప్రజలంతా ఎదురుచూస్తుండగా ఆయన అస్వస్థకు గురయ్యారని కార్యక్రమానికి హాజరుకాలేరని ఆయన వ్యక్తిగత సిబ్బంది ప్రకటించారు. కర్ణాటక హుబ్లీలో కేఎల్‌ఈ ఆసుపత్రి, మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ని ఈ రోజు శనివారం అమిత్‌షా ప్రారంభించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నిన్న రాత్రి కర్ణాటకాకు అమిత్‌షా చేరుకుని హోటలలో బస చేశారు. అయితే ఈ రోజు 11 గంటలకు ఆసుపత్రి ప్రారంభోత్సవం జరగాల్సి ఉంది. దీంతో ఆ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు రావడంతో పాటు కళాశాల సిబ్బంది ఆయన రాక కోసం వేచి చూశారు. ఈ నేపథ్యంతో ఆయన అస్వస్థకు గురయ్యారని ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాలేరని ఆయన వ్యక్తిగత సిబ్బంది ప్రకటించారు. అస్వస్థతకు గురై హోటల్‌లోనే వైద్యుల వద్ద చికిత్స పొందుతున్నాడని వర్గాలు తెలిపాయి. అమిత్‌షా అస్వస్థతకు గురైన విషయం తెలుసుకొని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర, ఎంపీలు బసవరాజ్ బొమ్మై, ఇరన్న కడాడి, మాజీ మంత్రి మురుగేశ్ నిరానీ, ఎమ్మెల్యేలు సీసీ పాటిల్ తదితరులు ఆయనను పరామర్శించారు.

## వరదలో కొట్టుకపోయిన కారు.. 8మంది మృతి



భోపాల్: మధ్యప్రదేశ్ లో విషాదం చోటుచేసుకుంది. భారీ వరదల కారణంగా కారు నీటి ప్రవాహంలో కొట్టుకుపోయింది. ఈ ఘోర దుర్ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. అగర్ మాల్వా జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నల్ఖేడా బగళాముఖి మాత ఆలయ సమీపంలో ఈ విషాదం జరిగింది. వివరాల్లోకి వెళితే.. నల్ఖేడా ప్రాంతంలో భారీ వానల కారణంగా వాగులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. నాలాపై ఉన్న వంతెన పైనుంచి నీరు ఉధృతంగా పారుతున్నప్పటికీ, డ్రైవర్ కారును కల్వర్టుపైనుంచి నడిపారు. దీంతో కారుని వరద నీరు ముంచెత్తడంతో కారు అదుపుతప్పి నాలాలో పడిపోయింది. వరదఉధృతి భయంకరంగా ఉండటంతో కారు క్షణాల్లోనే నీటిలో కొట్టుకుపోయింది. సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు, విపత్తు నిర్వహణ బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. కారును ఎట్టకేలకు వెలికితీశారు. అయితే అప్పటికే అందులో ఉన్న ఎనిమిది మంది దుర్మరణం చెందారు. మృతులంతా ఒడిస్సాకు చెందిన వారిగా తెలుస్తోంది.ఈ ప్రమాద ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. కాగా గత కొద్దిరోజులుగా మధ్యప్రదేశ్ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

## ఏపీకి బిగ్ అలర్ట్.. భారీ వర్ష సూచన



విశాఖపట్నం: ఏపీలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. సాయంత్రానికి ఉత్తర అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడనుంది. పశ్చిమ వాయువ్య దిశలో కదులుతూ అల్పపీడనం మరింత బలపడుతుందని వాతావరణ శాఖ అంచనా. ఈ నెల 23, 24వ తేదీ నాటికి తీవ్ర వాయుగుండం లేదా తుపానుగా ఉత్తర కోస్తా-దక్షిణ ఒడిస్సా మధ్య తీరం దాటే అవకాశం.. ఉందని పేర్కొంది. ఇప్పటికే ఏపీలో పలు ప్రాంతాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ పలు కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రేపటి నుంచి వర్షాలు మరింత పుంజుకొనున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, అనకాపల్లి, ఏలూరు, కాకినాడ, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలకు అలర్ట్ జారీ చేసిన ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ.. ఆయా జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు పడే అవకాశముందని పేర్కొంది. 50-60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని.. చెట్లు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. శుక్రవారం ఎండ తీవ్రతతో పాటు కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 7 సెంటీమీటర్ల వర్షం కురిసింది. నంద్యాల జిల్లా కొలిమిగుండ్లలో 5, అనకాపల్లి జిల్లా బలిఘట్టంలో 4.8, కృష్ణాపురంలో 4.6, పెదబొడ్డేపల్లెలో 4.1, విజయనగరం జిల్లా కొత్తవలసలో 3.9, కాకినాడ జిల్లా రౌతులపూడిలో 2.1 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

## ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు.. హరీష్ రావు



హైదరాబాద్: సాగునీటి కష్టాలతో తమకు ఎలాంటి సంబంధం లేదని రేవంత్ సర్కార్ చెబుతోందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కరెంట్ కష్టాలతోనూ తమకెలాంటి సంబంధం లేదని ప్రభుత్వం అంటుంది. ఇవన్నీ ప్రకృతి తెచ్చిన కష్టాలుగా ప్రభుత్వం చెబుతూ ప్రభుత్వం చేతులెత్తేసిందన్నారు. ఈ రోజు శనివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మట్లాడారు. శాసనసభలో ఎలినినో పై చర్చ సందర్భంగా ప్రకృతి తెచ్చిన కరువుగా ప్రభుత్వం చెప్పిందని ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్, రేవంత్ తెచ్చిన కరువని దుయ్యబట్టారు. హరీష్ రావు మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్ కోసం బాధ్యతగా మాట్లాడుతున్నా నీళ్లు, కరెంట్ ప్రకృతి తెచ్చిన కరువు కాదుకృష్ణా జలాల్లో శ్రీశైలం ప్రాజెక్టు లో 84 టీఎంసీ లు వాడుకుంటే ఆ నీళ్లు ఎక్కడ కల్వకుర్తి ద్వారా ఎత్తింది 8 టీఎంసీ లే మరి 84 టీఎంసీ లు ఎక్కడ ఎత్తారు. కల్వకుర్తి లో ఈ రోజు కూడా 5 మోటార్లలో అన్ని ఎందుకు నడపడం లేదు కాంగ్రెస్ వచ్చిన మూడేళ్లలో అతి తక్కువ నీటి వినియోగం కృష్ణా జలాల్లో ఏపీ 71.5 శాతం వాడితే... తెలంగాణ 28 శాతం మాత్రమే వాడింది అని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యం వల్లే రాష్ట్రంలో పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. ప్రతిపక్షం పై దాడి చెయ్యడం తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవా సుందిల్ల, అన్నారం బ్యారేజీలపై వెరీ గుడ్ అని ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చింది.మేడిగడ్డ వద్ద ఒక బ్లాక్ మాత్రమే సమస్య మేడిగడ్డ వద్ద 4 ఎవీజ లు నీటి ప్రవాహం ఉంది. కన్నేపల్లి పంప్ హౌస్ ఆన్ చేస్తే నీళ్ళు ఎత్తి పోసుకోవచ్చురిటైర్డ్ ఇంజనీర్లు కూడా నీళ్లు ఎత్తి పోసుకోవచ్చుని లేఖ రాశారని హరీష్ రావు రేవంత్ సర్కారుపై ధ్వజమెత్తారు.

# ఇది స్వయంకృతం!

జర్మనీ పాలకపక్షం క్రిస్టియన్ డెమాక్రటిక్ యూనియన్(సీడీయూ) అధినేత, చాన్స్‌లర్ ఫ్రెడెరిక్ మెర్జ్‌కు ఇది దుర్వార్త. ఆయనకే కాదు... దశాబ్దాలుగా జర్మనీని ఏలిన మధ్యేవాద, వామపక్షాలకు సైతం మింగుడుపడని విషయం. ఆ మాటకొస్తే యూరప్ ఖండమంతా 'కింకర్తవ్యమ'ంటూ కలవరపడుతోంది. ఉన్నట్టుండి సంభవించిన ఈ 'రాజకీయ భూకంపాన్ని' జీర్ణించుకోలేకపోతోంది. తూర్పు జర్మనీ ప్రాంతంలోని సాక్సోనీ--అన్‌హాల్ట్ రాష్ట్రంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో తీవ్ర మితవాద పక్షం ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ (ఏఎఫ్‌డీ) సాధించిన విజయమే వీరందరికీ నిద్రలేని రాత్రులు మిగిల్చింది. జర్మనీలోని 16 రాష్ట్రాల్లో సాక్సోనీ--అన్‌హాల్ట్ ఒకటి. దాదాపు 21 లక్షల 36 వేల జనాభాగల ఈ రాష్ట్రంలో ఏఎఫ్‌డీ ఇతరచోట్లకన్నా బలంగా ఉందని అందరూ భావించినా... 83 స్థానాలున్న పార్లమెంటులో 39 స్థానాలు, 43.8 శాతం ఓట్లు సాధించి మెజారిటీ పక్షంగా అవతరిస్తుందని ఊహించలేదు. అక్కడి ప్రస్తుత పాలకపక్షం మధ్యేవాద మితవాద సీడీయూ రెండో స్థానంలోకి పోవటమే కాదు, దాని ఓట్ల శాతం 17.2కి పడిపోయింది. మిగిలిన తొమ్మిది పార్టీల తీరెలావుందో చెప్పనవసరం లేదు. రెండో ప్రపంచ యుద్ధానంతరం జర్మనీలో తీవ్ర మితవాద పక్షాలు నామమాత్రంగా ఒకటి రెండు సీట్లు గెల్చు కోవటం తప్ప ఎప్పుడూ అధికారం అంచులవరకూ రాలేదు. ఇప్పుడైనా కనీస మెజారిటీకి మూడు తక్కువొచ్చిన ఏఎఫ్‌డీని అధికారంలోకి రానిస్తారా అనే సంశయం అందరిలో ఉంది. చేతులు కలిపేందుకు వేరే పార్టీలు ముందుకు రాకున్నా, కొందరు ఎంపీలు ఫిరాయించే అవకాశం కనబడుతోంది. అన్ని పక్షాలూ అంటరాని పార్టీగా పరిగణించిన ఏఎఫ్‌డీ కొన్నేళ్లుగా జర్మనీలో తన ఉనికి చాటుకుంటోంది. కానీ సాక్సోనీ-- అన్‌హాల్ట్‌లో అది వేగంగా ఎదగటాన్ని అందరూ గుర్తించారు. వలసలను వ్యతిరేకించటం మొదలుకొని అనేక అంశాల్లో దూకుడుగా పోతున్న ఆ పార్టీని జర్మనీ నిఘా విభాగం 'తీవ్ర మితవాద పక్షం'గా నిర్ధారించింది. పది రోజుల్లో మెక్లిన్‌బర్గ్ పొమెరేనియా రాష్ట్రంలో జరిగే ఎన్నికలు ఎలాంటి ఫలితాన్నిస్తాయో... మరో మూడేళ్లలో జరిగే జాతీయ ఎన్నికల నాటికి ఏమవుతుందోనని వేరే పార్టీలు వణుకుతున్నాయి. ఏఎఫ్‌డీ విజయానికి ఇతర పార్టీలు తమను తామే నిందించుకోవాలి. దశాబ్దాలుగా దేశాన్నేలినా జనం మౌలిక సమస్యల్ని పరిష్కరించటంలో, దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దటంలో అవన్నీ విఫలమయ్యాయి. వెల్లువలా వచ్చిపడే వలసలను నివారించలేకపోయాయి. గతంలో జర్మన్ డెమాక్రటిక్ రిపబ్లిక్ (జీడీఆర్)గా వామపక్షాల పాలనలో ఉన్న తూర్పు ప్రాంతం... పశ్చిమ ప్రాంతంతో పోలిస్తే అన్నివిధాలా వెనకబడి వుంది. అందువల్ల అక్కడి సమస్యలు మరిన్ని రెట్లు అధికం. రష్యా--ఉక్రెయిన్ యుద్ధం



తెచ్చిన అనిశ్చితి వీటికి అదనం. రష్యాతో అనవసర వివాదం తెచ్చుకోకూడదన్నది ఏఎఫ్‌డీ అభిప్రాయం. ఈసారి ముమ్మరంగా పోలింగ్ జరగటం, ఏఎఫ్‌డీ విజయం దీని పర్యవసానమే. మిగిలిన పార్టీలతో పోలిస్తే ఏఎఫ్‌డీ సామాజిక మాధ్యమాల్లో చురుకు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూకుడును అన్నివిధాలా పుణికిపుచ్చుకుంది.

సీడీయూనూ, ఇతర పక్షాలనూ విమర్శలతో చీల్చిచెండాడుతుంటే అటు నోట మాటలేదు. ఇన్నాళ్లూ అమెరికా అడుగుజాడల్లో నడిచి, ఉగ్రవాదంపై యుద్ధం పేరిట అది సాగించిన వృథా యుద్ధాల్లో పాలుపంచుకుని ఇతర యూరప్ దేశాలతోపాటు జర్మనీ కూడా ఆర్థికంగా కుంగిపోయింది. ఆ యుద్ధాలు తెచ్చిన సంక్షోభంతోనే పలు ముస్లిం దేశాలనుంచి వలసలు అధికమయ్యాయి. అమెరికా సలహాతో యూరప్ దేశాలు ఉక్రెయిన్‌ను ఎగదోయకుంటే రష్యాతో లడాయి ఉండేది కాదు. సాక్సోనీ--అన్‌హాల్ట్ ఫలితం గమనిస్తే మెజారిటీ ప్రజలు ఆ యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నారనీ, అధికార సీడీయూ విధానాలపై అసంతృప్తి చెందారనీ అర్థమవుతుంది. అయితే వేరే దేశాల్లోని తీవ్ర మితవాద పక్షాల్లాగే ఏఎఫ్‌డీ కూడా పర్యావరణ విధ్వంసాన్ని అబద్ధమంటుంది. ఎల్‌జీబీటీక్యూ హక్కులకు ఆ పార్టీ పూర్తి వ్యతిరేకం. వలసలు సరేసరి. జర్మన్లకు మాత్రమే దేశం సొంతమనీ, అన్యులను రానీయొద్దనీ దాని నినాదం. నాజీ పాలనలో విద్వేషాన్నీ, మారణహోమాల్నీ చూసిన జర్మనీలో తిరిగి ఆ మాదిరి పార్టీ అందలం ఎక్కే స్థితి ఏర్పడటానికి కారణమేమిటో ఆ దేశంతో పాటు ఫ్రాన్స్, స్పెయిన్ వగైరా యూరప్ దేశాలు ఆత్మ పరిశీలన చేసుకోవాలి.

# సమష్టి స్వరం సాధ్యమేనా!

రష్యా--ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియాలో ఇరాన్‌తో అమెరికా లడాయి, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా విధిస్తున్న సుంకాలు వగైరాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్ని ఊపిరాడకుండా చేస్తున్న తరుణంలో న్యూఢిల్లీలో శని, ఆదివారాల్లో బ్రిక్స్ దేశాల 18వ శిఖరాగ్ర సదస్సు జరగబోతోంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు ఇప్పటికే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ రాగా... చైనా అధ్య క్షుడు షీ జిన్‌పింగ్ శనివారం చేరుకుంటారు. ఆయన ఏడేళ్ల తర్వాత మన దేశం వస్తున్నారు. ఇక ఇరాన్ అధ్యక్షుడొకరు భారత్‌కొచ్చి ఎనిమిదేళ్లవుతుండగా, పెజెష్కియాన్ అడుగుపెట్టారు. ప్రధాని నరేంద్ర మోదీతో పుతిన్ ద్వైపాక్షిక సమావేశం జరగటం,ఆ వెంటనే పెజెష్కియాన్ కూడా ఆయనతో ద్వైపాక్షిక భేటీ కావటంతో పాటు, తదనంతరం జరిగిన బ్రిక్స్ బిజినెస్ ఫోరం సమావేశంలో కూడా పాలుపంచుకోవటంతో దౌత్య సందడి ముందే మొదలైనట్టయింది. ఆవిర్భవించిననాడు బ్రిక్స్‌వి బుడి బుడి అడుగులే. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనాల విదేశాంగమంత్రులు 2006లో తొలిసారి సమావేశమై కూటమిగా ఏర్పడాలని నిర్ణయించారు. 2009లో తొలి శిఖరాగ్ర సమావేశం జరిగింది. దక్షిణాఫ్రికా 2011లో చేరాక చివరిలో 'ఎస్' చేరి బ్రిక్స్ అయింది. అటుపై వరసగా ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ, ఇండొనేసియాలు వేర్వేరు సంవత్సరాల్లో చేతులు కలిపాయి. మొత్తంగా ఇది 20 దేశాల కూటమిగా రూపొందింది. ప్రపంచ జనాభాలో బ్రిక్స్ దేశాల వాటా 49.5 శాతం. ప్రపంచంలోని నాలుగోవంతు భూభాగం దీని సొంతం. ప్రపంచ జీడీపీలో దాదాపు 30 శాతం వాటా. వాణిజ్య ఎగుమతుల్లో 21.6 శాతం, దిగుమతుల్లో 17.3 శాతం వాటా ఈ దేశాలదే. ప్రపంచ ఇంధన ఉత్పత్తిలో బ్రిక్స్ వాటా 40 శాతం. కొనుగోలు శక్తిలో జీ7 దేశాలకన్నా బ్రిక్స్ దేశాలదే అధికం. ప్రపంచ బ్యాంకుకు ప్రత్యా మ్నాయంగా పేద దేశాలకు తోడ్పడే సుస్థిర పట్టణాభివృద్ధి ప్రణాళిక, మౌలిక సదుపాయా లపై సూచనలివ్వటం, వాటి వ్యయానికి నిధులు సమకూర్చటం తదితరాలను చైనాలోని షాంఘైలో ప్రధాన కార్యాలయం ఉన్న బ్రిక్స్‌కు చెందిన న్యూ డెవెలప్‌మెంట్ బ్యాంకు (ఎన్‌డీబీ) చూస్తోంది. సభ్యదేశాల జాతీయ కరెన్సీల్లో వాణిజ్యం నెరపుతూ డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకోవటం,




చెల్లింపులకోసం స్విఫ్ట్ వంటి పేమెంట్ విధానంలోకాక 'బ్రిక్స్ పే' ద్వారా లావాదేవీలు జరపటం ఇప్పటికే మొదలయ్యాయి. ఇన్నివిధాల సహాయ సహకారాలు కొనసాగే బ్రిక్స్ ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుందా అనే సంశయం చాలా మందికి ఉంది. ఎందుకంటే ఈ కూటమిలోని దేశాలే వేరే కూటముల్లో ఉన్నాయి. సౌదీ అరేబియా, యూఏఈ అమెరికా కనుసన్నల్లో నడుస్తాయి. పశ్చిమాసియా యుద్ధంలో అమెరికాకు సహకరిస్తూ ఇరాన్‌కు వ్యతిరేకంగా ఉన్నాయి. భారత్, చైనాల మధ్య సరిహద్దు వివాదాలు సరేసరి. అయితే ఆగిపోవటం కన్నా అడుగు ముందుకేయటమే అందరికీ ప్రయోజనకరం. కలిసి పనిచేసే సంస్కృతి పెంపొందటంవల్ల అపోహలు తొలగే అవకాశం ఉంటుంది. దగ్గరయ్యేందుకు వీలుంటుంది. సమష్టి కార్యా చరణ అవసరమైన రంగాలు చాలానే ఉన్నాయి. ఉగ్రవాదం, సైబర్ సెక్యూరిటీ, ఐక్యరాజ్యసమితిని బహుళ ప్రాతినిధ్య సంస్థగా చేయాలన్న డిమాండ్ వగైరాల్లో ఈ దేశాలు సమష్టిగా పనిచేయొచ్చు. వాతావరణం, విద్య, ఇంధనం, డిజిటల్ పేమెంట్ వేదికలు వగైరాల్లో సహకరించుకోవచ్చు. అలాగని కల్లోల కాలంలో కూటములు మనుగడ అంత సులభమేమీ కాదు. తమపై అమెరికా ప్రకటించిన దురాక్రమణ యుద్ధాన్ని బ్రిక్స్ ఖండించాలని ఇరాన్ బలంగా కోరుకుంటోంది. అదే సమయంలో తమపై ఇరాన్ సాగిస్తున్న దాడుల్ని కూడా వ్యతిరేకించాలని సౌదీ, యూఏఈ ఆశిస్తాయి. అందుకే బ్రిక్స్ ఉమ్మడి ప్రకటన అంత సులభమేమీ కాదు. ఇటీవల బిష్కెక్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సు నేరుగా అమెరికానూ, ఇజ్రాయెల్‌నూ ప్రస్తావించకుండా ఇరాన్‌పై దాడిని ఖండించింది. అక్కడైతే సౌదీ, యూఏఈ సభ్యదేశాలు కాదు. ఇక్కడ పరిస్థితి వేరు. ఈ సమస్యను బ్రిక్స్ ఎలా పరిష్కరించుకుంటుందో చూడాల్సివుంది. ఆ దేశాలకూ, ఇరాన్‌కూ మధ్య ఏదోమేర సామరస్యం సాధించగలిగితే, సమష్టి స్వరం వినిపించగలిగితే బ్రిక్స్ బలం మరింత పెరుగుతుంది.

# ఆహార నిర్వేదం

ఆరోగ్యకరమైన జీవనానికి ఆహారం అత్యంత ముఖ్యం. జీవులు ప్రాణాలు నిలుపుకోవ డానికి ఆహారం అవసరం. సరైన ఆహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. ఆహారం మితిమీరినప్పుడు, ఆహారంలో శుచి శు భ్రతలు లోపించినప్పుడు ఆరోగ్యం వికటించి నానా వ్యాధులూ కలుగుతాయి. 'ఆహార సంభవో వస్తుః రోగాస్త్వాహార సంభవాః' అని మన తొలి ఆయుర్వేద గ్రంథం 'చరక సంహిత' చెబుతోంది. ఆరోగ్యానికైనా, అనారోగ్యానికైనా ఆహారమే మూలమనే అవగాహన మనవాళ్లకు చరకుడి కాలం నుంచే ఉండేది. దాదాపు అదే కాలంలో పాశ్చాత్య ప్రపంచంలోనూ ఆహారంపై ఈ అవగాహ ఉండేది. 'మనం బతకడం కోసం తినాలి, తినడం కోసం బతకడం కాదు' అని రోమన్ తత్త్వవేత్త సిసిరో చెప్పాడు. ఆరోగ్య స్పృహతో ఆహారం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎవరు ఎన్ని విధాలుగా చెప్పినా, జిహ్వాచాపల్యం మనిషికి గల నానా బలహీనతల్లో మొదటి వరుసలో ఉంటుంది. జిహ్వచపలురను తిండిపోతులుగా జనాలు ఆడిపోసుకుంటారు గాని, వారు మాత్రం తమను తాము భోజనప్రియులుగా ప్రకటించుకుంటూ ఉంటారు. సుష్టుగా షడ్రసోపేతమైన భోజనాన్ని ఆరగించడాన్ని భోజనప్రియులు 'ఉదరపూజ'గా అభివర్ణి స్తారు. 'పొట్టతో వాదించడం చాలా కష్టం. దానికి చెవులు ఉండవు' అని గ్రీకు తత్త్వవేత్త ప్లూటార్క్ భోజనప్రియత్వాన్ని గురించే చమత్కరించాడు. నాగరికతలకు మునుపు మనుషులు కూడా మిగిలిన జంతుజాలం మాదిరిగానే దొరికినదేదో తింటూ బతికేవారు. ప్రపంచవ్యాప్తంగా నాగరికతలతో పాటు పాకకళ అభివృద్ధి చెందింది. పాకకళతో పాటు రుచులు మరిగిన నోటికి జిహ్వాచాపల్యం, భోజన ప్రియత్వం పెరుగుతూ వచ్చాయి. ఆరోగ్యానికైనా, అనారోగ్యానికైనా ఆహారమే మూల మనే సంగతి మనుషులకు అనుభవపూర్వంగా తెలిసివచ్చింది. ఆహార మహిమ బోధ పడిన తర్వాత ఆయుర్వేదం సహా రకరకాల ప్రాచీన వైద్యవిధానాలు అభివృద్ధి చెందాయి. ప్రపంచంలోని ప్రతి ప్రాంతానికీ ఒక ఆహార సంస్కృతి ఉంటుంది. ఆహార సంస్కృతి ఆ ప్రాంత అస్తిత్వంలో అవిభాజ్య భాగంగా ఉంటుంది. అందుకే ప్రపంచంలోని ఏ భాషకు చెందిన సాహిత్యంలోనైనా ఆహార వర్ణన కనిపిస్తుంది. తెలుగు సాహిత్యానికి సంబంధించి మన ఆహార వైవిధ్యాన్ని గ్రంథస్థం చేసిన పూర్వకవులలో శ్రీనాథుడు అగ్రగణ్యుడు. 'శృంగార నైషధం'లో శ్రీనాథుడు ఎన్నో వంటకాలను వర్ణించాడు. వేర్వేరు ప్రాంతాల్లో పర్యటించినప్పుడు రాసిన చాటువుల్లోనూ శ్రీనాథుడు ఆ ప్రాంతాల్లోని ఆహార వైవిధ్యాన్ని వర్ణించాడు. జిహ్వకు హితవైన వాటిని పొగిడాడు, నోటికి వెగటైన వాటిని వెటకరించాడు. తెలుగు కవులలో అన్నమాచార్యుడు, శ్రీకృష్ణదేవరాయలు, అల్లసాని పెద్దన వంటివారు కూడా తమ కవిత్వంలో ఆహార వైవిధ్యాన్ని, వైభవాన్ని కళ్లకు కట్టారు. భారతీయుల తొలి పాకశాస్త్ర గ్రంథం 'పాకదర్పణం'. దీని అసలు



గ్రంథకర్త ఎవరో తెలీదు గాని, కర్తృత్వాన్ని పురాణ పురుషుడైన నల మహారాజుకు ఆపాదించారు. 'భుజ్యతే యేన యత్నేన/ తస్యారోగ్యం భవేద్ధ్రువమ్/ వాతజం పిత్తజం రోగం/ శ్లేష్మజం హన్తి సర్వదా' అని-- అంటే, ఇందులో వివరించిన ఆహార పదార్థాలను భుజించేవారికి వాత పిత్త కఫ జనిత రోగాలన్నీ నశిస్తాయని 'పాకదర్పణం' ఆత్మవిశ్వాసంతో చెబుతోంది. 'పాకదర్పణం' కేవలం వంటల పుస్తకం మాత్రమే కాదు, ఇది ఆరోగ్యశాస్త్ర గ్రంథం కూడా! ఆహార పదార్థాల్లోని షడ్రుచుల గురించి; భక్ష్య భోజ్య లేహ్య చోష్య పేయాది పంచభక్ష్యాల గురించి; అష్టవిధ ఆహార దోషాల గురించి; వంటచేసే పాచకునికి ఉండ వలసిన లక్షణాల గురించి; రుతువులకు అనుగుణంగా తీసుకోవలసిన ఆహార పదార్థాల గురించి విపులంగా వర్ణించిన గ్రంథమిది. ఆనాటి జనాలు ఆరోగ్యసూత్రాలను పాటిస్తూనే ఆహారాన్ని ఆస్వాదించేవారు. ఆహారకల్తీ బెడద ఉండేది కాదు. ఈనాటి జనాల్లో ఆరోగ్య స్పృహ పెరిగినా, బయట దొరికే ఆహార పదార్థాల్లో ఏవి కల్తీవో, ఏవి మంచివో గుర్తించలేని పరిస్థితి ఉంది. ప్యాకెట్లలో దొరికే ఆహార పదార్థాలలో ఆరోగ్యానికి చేటు కలిగించే చక్కెర, ఉప్పు, కొవ్వులు వంటి పదార్థాలు ఏమేరకు వాడుతున్నారో తెలియజెప్పే హెచ్చరిక లేబుల్స్‌ను తప్పనిసరిగా ముద్రించాలని భారత ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ) ఆహార తయారీ సంస్థలను ఆదేశించాల్సిన దుఃస్థితి దాపురించింది.

## డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావును
## మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు



మచిలీపట్నంశ్రీ శ్రీవార్త న్యూస్మచిలీపట్నం డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావును జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు శుక్రవారం చిలకలపూడిలోని ఆయన అధికారిక కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డీఎస్పీని శాలువాతో సత్కరించి మచిలీపట్నం చరిత్రను తెలిపే 'మచిలీపట్నం సర్వస్వం' పుస్తకాన్ని గడ్డం రాజు అందజేశారు. మచిలీపట్నానికి సంబంధించిన పలు విషయాలను డీఎస్పీ అడిగి తెలుసుకున్నారని గడ్డం రాజు పేర్కొన్నారు.ముఖ్యంగా నగరంలోని పలు ప్రాంతాల్లో గంజాయి బ్యాచ్



విచ్చలవిడిగా తిరుగుతున్నారని, పలుచోట్ల బహిరంగ మద్యపానం జరుగుతోందని, వీరిపై నిఘా పెంచాలని డీఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు గడ్డం రాజు తెలిపారు. ఆ ప్రాంతాల వివరాలను డీఎస్పీ నమోదు చేసుకున్నారన్నారు.గంజాయి బ్యాచ్ పై ఉక్కుపాదం మోపుతాం - డీఎస్పీదీనిపై స్పందించిన డీఎస్పీ శ్రీనివాసరావు గంజాయి బ్యాచ్ పై నిఘా పెంచుతామన్నారు. గంజాయి సేవించిన వారిని గుర్తించే ఆధునిక పరికరాలు త్వరలోనే మచిలీపట్నం పోలీస్ స్టేషన్లకు అందుబాటులోకి వస్తాయని, ఆ పరికరం ద్వారా అనుమానితులను పరీక్షించి గంజాయి సేవించినట్లు నిర్ధారణ అయితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారి ద్వారా గంజాయి సరఫరా చేసే వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని, గంజాయి రహిత సమాజం కోసం పౌరులు సహకరించాలని కోరారని గడ్డం రాజు పేర్కొన్నారు.డీఎస్పీని కలిసిన వారిలో జోడుగుడుల దేవస్థానం చైర్మన్ దేవనూరి వీరబాబు, డైరెక్టర్ తోట పవన్ కుమార్ ఉన్నారు.

## వీధి వీధినా గణనాధునికి ఘనంగా పూజలు
## శుక్రవారం అమ్మవార్లకు కుంకుమార్చనలు



హైదరాబాద్,శ్రీ వార్త ప్రత్యేక ప్రతినిధి హైదరాబాదు నగరంలో వీధి వీధిన గణపతి నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలు ప్రారంభించి అప్పుడే ఆరవ రోజుకు చేరడంతో శనివారం,



ఆదివారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అనేక చోట్ల ఆదివారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.అనంతరం నిమజ్జనం కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం వినాయకునితో పాటు అమ్మ వారికి అష్టోత్తర శతనామావళి పూజలు, లక్ష్మి, సరస్వతి, దుర్గలకు కుంకుమర్చనలు జరిగాయి.నిజాంపేట్ డబుల్ బెడ్ రూమ్స్ నందు 1, 3 బ్లాకుల మహిళలు విశేషంగా పాల్గొన్నారు. అష్టలక్ష్మి అనుగ్రహం తమకు లభించాలని వారు ఎంతో భక్తితో పూజలు నిర్వహించారు.

## నురా ఫౌండేషన్ కు 25వేల రూపాయల
## చెక్కును అందించిన ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా



విజయవాడ శ్రీ వార్త న్యూస్ విజయవాడ అజిత్ సింగ్ నగర్ కు చెందిన నురా ఫౌండేషన్ ప్రతినిధుల ఆహ్వానం వరకు గతంలో ఫౌండేషన్ లో ఉన్న చిన్నారులను పరామర్శించి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా హామీ ఇచ్చారు. ఆ హామీలో భాగంగా నేడు వారి కార్యాలయంలో సంస్థ ప్రతినిధులకు దివంగత ఎమ్మెల్సీ ఎండీ కరీమున్నిసా ట్రస్ట్ నుండి 25వేల రూపాయల చెక్కును అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా మాట్లాడుతూ, దివంగత ఎమ్మెల్సీ ఎండీ కరీమున్నిసా మరణించిన తర్వాత ఆమె పేరు మీద సమాజంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల నిమిత్తం ట్రస్ట్ ఏర్పాటు చేసి నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్వహించినట్లు తెలిపారు. సమాజ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు తమకి ఉన్నదానిలో ఇతరులకు సహాయం చేయడం అలవాటుగా అభిరుచిగా మార్చుకోవాలని హితవు పలికారు. దివంగత ఎమ్మెల్సీ ఎండీ కరీమున్నిసా బ్రతికి ఉన్నపుడు ప్రతి నిత్యం ఆమె ఇతరులకు సహాయం చేయడం లో ఎల్లప్పుడూ ముందుండేదని గుర్తు చేసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా నిస్వార్థంగా సమాజ హితం కోసం పనిచేసే సంస్థలను ఆదుకోవడం ప్రజా ప్రతినిధిగా నా బాధ్యత అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు బిల్డర్ రమేష్, షేక్ అమితాబ్, గెల్లిపోగు రాజు పాల్గొన్నారు.

## సూర్య ఘర్ సోలార్ సిస్టమ్ పై అపోహలు తొలగించాలి.
## జాయింట్ కలెక్టర్ కు బీసీ సంక్షేమ సంఘం వినతి



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం అమలులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, అపోహలపై స్పష్టత ఇవ్వాలని, అవగాహన కల్పించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం నాయకులు జిల్లా జాయింట్ కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ సిస్టమ్ కు రూ.78,000 సబ్సిడీ అందిస్తున్నప్పటికీ, వెండర్లు ఇచ్చే కొటేషన్లలో స్పష్టత లేకపోవడంతో వినియోగదారులు గందరగోళానికి గురవుతున్నారని సంఘ నాయకులు తెలిపారు. రూ.2 లక్షల ప్రాజెక్టుకు ఏ కంపెనీ ప్యానెల్, బ్యాటరీ, ఇన్వర్టర్, పైపింగ్, స్టాండ్ వాడుతున్నారో వివరంగా కొటేషన్ ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘ నాయకులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం కోరారు.వినియోగదారులు నేరుగా వెండర్లను కలవకుండా మధ్యవర్తుల ద్వారా వెళ్లడం వల్ల రూ.10,000 వరకు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందని, నేరుగా వెండర్లను సంప్రదిస్తే తక్కువ ధరకే సోలార్ అమర్చుకోవచ్చని వారు తెలిపారు.వెండర్లు మారినప్పుడు ఓటీపీల విషయంలో సమస్యలు వస్తున్నాయని, ఒక ఓటీపీ ప్రాసెస్ రద్దు కాకపోతే మరో వెండర్ వద్దకు వెళ్లడానికి 40 నుంచి 45 రోజులు పడుతోందని, కాబట్టి ఓటీపీలు ఇచ్చేటప్పుడు జాగ్రత్త వహించాలని సూచించారు.3 కేవీ సోలార్ సిస్టమ్ ద్వారా నెలకు రూ.2,000 నుంచి 2,500 వరకు కరెంట్ బిల్లు ఆదా అవుతుందని, అంతకు మించి విద్యుత్ వాడితే బిల్లులు వస్తాయని, ఈ విషయం తెలియక కొందరు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కోల్పోతామని ఆందోళన చెందుతున్నారని తెలిపారు.ఈ సమస్యలపై జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే సోలార్ వెండర్లు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారని సంఘ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు జోగి శివ, నిక్కు రాధాకృష్ణ, కె. మోహన్, భోగి రెడ్డి సుభాని, బి. ప్రసాద్, ఎం. రామరాజు, పి. సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ లెవల్ క్రికెట్ కోచ్ గా
## ఎంపికైన మచిలీపట్నం వాసి గుజ్జు కళ్యాణ్ చక్రవర్తి



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్మచిలీపట్నం మండలం చిట్టిపాలేనికి చెందిన గుజ్జు కళ్యాణ్ చక్రవర్తి నేషనల్ లెవల్ క్రికెట్ కోచ్ గా ఎంపికై జిల్లాకు ఘన కీర్తి తెచ్చారు.మచిలీపట్నం ప్రముఖ విద్యా సంస్థ సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో పీఈటీగా పనిచేస్తున్న కళ్యాణ్ చక్రవర్తి ఆంధ్రా-తెలంగాణ పరిధిలోని సెంట్రల్ స్కూల్ స్థాయిలో జరిగిన క్రికెట్ పోటీల్లో ఉత్తమ కోచ్ గా వ్యవహరించారు. దీంతో సెంట్రల్ స్కూల్ లెవల్ క్రికెట్ కమిటీ ఆయనకు కోచ్ హోదా ఇచ్చి గౌరవం అందించింది.స్కూల్ స్థాయిలో సెయింట్ ఫ్రాన్సిస్ నుండి పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి నేషనల్ లెవల్ కు అర్హత సాధించగా, వారికి నేషనల్ స్థాయికి తగ్గ శిక్షణ ఇచ్చినందుకు గాను కళ్యాణ్ కు ఈ గౌరవం దక్కింది.నేషనల్ క్రికెట్ కోచ్ గా ఎన్నికైన కళ్యాణ్ చక్రవర్తిని స్కూల్ ఫాదర్ నక్కా డేవిడ్ రాజు, ప్రిన్సిపాల్ షిబి ఆంథోనీ మరియు సహచర ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉయ్యూరు రాఘవేంద్ర హైట్స్ లో
## ఘనంగా ఆరవ రోజు గణేష్ చతుర్థి ఉత్సవాలు



ఉయ్యూరు శ్రీ వార్త న్యూస్ ఉయ్యూరులోని రాఘవేంద్ర హైట్స్ అపార్ట్ మెంట్ లో గణేష్ చతుర్థి ఉత్సవాలు ఆరవ రోజు భక్తి శ్రద్ధలతో, కోలాహలంగా జరిగాయి. అపార్ట్ మెంట్ వాసులందరూ ఒకే కుటుంబంలా కలిసి వేడుకలను వైభవంగా



నిర్వహించారు.ఆరవ రోజు వేడుకల్లో భాగంగా ఉదయం విశేషమైన లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. హోమం అనంతరం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వాతావరణం భక్తిమయంగా మారింది.సాయంత్రం వేడుకల్లో భాగంగా వెంకటేశ్వర స్వామి గానామృతం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తి గీతాలతో అపార్ట్ మెంట్ ప్రాంగణం మార్మోగింది. అనంతరం అపార్ట్ మెంట్ సభ్యులు, చిన్నారులు ఉత్సాహంగా వివిధ ఆటపాటల కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పిల్లల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ వేడుకల్లో కులమత భేదాలు లేకుండా అపార్ట్ మెంట్ వాసులందరూ ఒకే కుటుంబంలా కలిసిమెలిసి పాల్గొనడం విశేషంగా నిలిచింది. ఐక్యతకు నిదర్శనంగా ఈ ఉత్సవాలు నిలిచాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న
## టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్కృష్ణాజిల్లా మచిలీపట్నం నార్త్ మండలం కానూరు పంచాయతీ పెద్ద కానూరు గ్రామంలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పాల్గొని గ్రామాన్ని పరిశుభ్రం చేశారు.కూటమి ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో కలిసి పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. అనంతరం గ్రామస్తులతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ,ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిలో కలవక నీటి వనరులను కలుషితం చేస్తున్నాయని, ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా ప్లాస్టిక్ ను దూరం పెట్టినప్పుడే స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ సాధ్యమవుతుందని, ప్రజలంతా సమన్వయంతో పనిచేసి పెద్ద కానూరును ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, వీఆర్వో సుబ్బయ్యదాస్, పీత రాము, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, గణపబత్తుల నాగపాము, స్వర్ణ గ్రామ సిబ్బంది, ఎ ఎన్ యం ఆశా వర్కర్లు, బుక్ కీపర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, గోకపై విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో
## శ్రమదానం చేసిన కలెక్టర్ డీకే బాలాజి

### కార్యక్రమానికి సైకిల్‌పై హాజరైన జిల్లా కలెక్టర్



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్ పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించి, పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పిలుపునిచ్చారు.స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం నగరంలోని పాత రైల్వే స్టేషన్ వద్ద నూతన మున్సిపల్ కార్యాలయ భవన ప్రాంగణంలో ప్రత్యేక పారిశుధ్య, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపు ప్రాధాన్యతను చాటిచెప్పేలా కలెక్టర్ తన బంగ్లా నుంచి కార్యక్రమం జరిగే ప్రాంతానికి సైకిల్‌పై వచ్చారు. కార్యక్రమంలో అందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఇంటి వద్దనే తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించాలని సూచించారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని, పారిశుధ్య నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం మరింత పెరగాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. పరిశుభ్రత, పచ్చదనం, పర్యావరణ పరిరక్షణను ప్రజల నిత్య జీవితంలో భాగంగా చేసుకోవాలని



పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నగర మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు, అసిస్టెంట్ కమిషనర్ కె. నాగరాజు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అడపా సుబ్రహ్మణ్యం, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి పి జయరావు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, ఐసిడిఎస్ పిడి ఐ విమల, కలెక్టరేట్ ఏవో రాధిక తదితర శాఖల అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు, ఇతర మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట .......
## బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రామ్ ప్రసాద్



మచిలీపట్నం శ్రీవార్త న్యూస్కూటమి ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అర్చకుల గౌరవాన్ని పెంచి పారితోషికాలకు ప్రాధాన్యత ఇచ్చిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదేనని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ కె.బుచ్చి రామ్ ప్రసాద్ అన్నారు.మచిలీపట్నంలోని బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి.ఫణికుమార్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రముఖ సాహితీవేత్త గురజాడ అప్పారావు జయంతిని ఈ నెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకునే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. గురజాడ వంటి మహనీయుడిని స్మరించుకోవడం ప్రతి తెలుగువాడికి గర్వకారణమని, తెలుగు సాహిత్యం, సమాజ చైతన్యానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రాహ్మణ సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత లభిస్తోందన్నారు. అర్చకుల సంక్షేమానికి, వారి సేవలకు తగిన గౌరవం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, అర్చకుల పారితోషికం, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఆలయ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న అర్చకుల సేవలను ప్రభుత్వం గుర్తిస్తోందని తెలిపారు.బ్రాహ్మణుల సంక్షేమం, యువతకు విద్య-ఉపాధి అవకాశాలు, ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని, కార్పొరేషన్ ద్వారా మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు కృషి చేస్తామని అన్నారు. గురజాడ జయంతిని రాష్ట్ర ప్రజలందరూ ఘనంగా నిర్వహించి ఆయన సేవలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డైరెక్టర్ పి.వి.ఫణికుమార్, బ్రాహ్మణ సంఘ నాయకులు మోపర్తి సుబ్రహ్మణ్యం, వడ్లమాన్నటి మారుతీ దివాకర్, అంబటిపూడి సుబ్రహ్మణ్యం, నిమ్మగడ్డ శ్రీధర్, ప్రముఖ ఎన్నారై గొర్రెపాటి శ్రీనివాసచంద్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాజిల్లాలో 1769 మంది బి.ఎల్.ఓ.లకు
## రూ.44,22,500 గౌరవ వేతనాలు మంజూరు

### కలెక్టర్ డీ కే బాలాజీ ఉత్తర్వులు



ఉయ్యూరు శ్రీ వార్త న్యూస్ కృష్ణాజిల్లాలోని 1769 మంది బూత్ లెవల్ ఆఫీసర్ల (బి.ఎల్.ఓ)కు 2025-26 సంవత్సరానికి (2వ క్వార్టర్) గౌరవ వేతనాల నిమిత్తం రూ.44 లక్షల 22 వేల 500 మంజూరు చేస్తూ కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ ఉత్తర్వులు జారీ చేశారు.ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ ఉత్తర్వులు జిఓ ఆర్టీ నెంబర్ 1065 జనరల్ అడ్మినిస్ట్రేషన్.26.05.2026 ద్వారా నిధులు కేటాయిస్తూ నియోజక వర్గ (హెడ్ క్వార్టర్) తహశీల్దారులకు నిధులు విడుదల చేశారు.జిల్లాలోని 1769 మంది బి.ఎల్.ఓ.లకు గౌరవ వేతనాలు చెల్లించాలని యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్.టి.ఐ. క్యాంపెయిన్ కార్యకర్తలు జంపాన శ్రీనివాస గౌడ్, బేతపూడి జోగేశ్వరరావు గార్లు ది.17.08.2026న పి.జి.ఆర్.ఎస్.లో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగిందని వారు తెలిపారు.గౌరవ వేతనాలు మంజూరు చేయడం పట్ల యు.ఎఫ్.ఆర్.టి.ఐ. కార్యకర్తల హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్ మంజూరు చేయడం పట్ల బి.దుర్గా ప్రసాద్,ఎమ్.సాంబశివరావు,గుంజా హేమలత, బొల్లా శివపార్వతి, శిరివెళ్ళ గౌరి తమ హర్షాన్ని వ్యక్తం చేశారని యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్.టి.ఐ. క్యాంపెయిన్ ప్రతినిధులు జంపాన శ్రీనివాస గౌడ్, బేతపూడి జోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## రాయపూడి ని పరామర్శిస్తున్న వీర మహిళలు
## రాయపూడి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో సేవలందించాలి



అవనిగడ్డ సెప్టెంబర్ 19 శ్రీ వార్త ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావును వీర మహిళలు పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకొని త్వరగా ప్రజాక్షేత్రంలోకి వచ్చి సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఇటీవల రాయపూడి వేణుగోపాలరావు అనారోగ్యానికి గురై విజయవాడ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుని ఇంటికి వచ్చిన తరుణంలో శనివారం జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ బొచ్చు కృష్ణకుమారి లంకమ్మ అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు మతి శివ పార్వతి గుగ్గిలం గాయత్రి పెద్ద కల్లేపల్లి కోఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అర్జ రాధిక గుడివాక మల్లేశ్వరి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గాజుల శంకర్రావు అర్జ కిరణ్ క్రాంత్ గుడివాడ శివరాం ప్రెస్ ఫోన్ చంద్రరావు బొల్లా కిషోర్ జనసేన పార్టీ ఘంటసాల అధ్యక్షుడు కోన రాజశేఖర్ కోడూరు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు బండే శ్రీనివాస్ గరికిపాటి వెంకటేశ్వరరావు దుద్దు మురళి తోట దామోదర్ రాజనాల మాణిక్యాలరావు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు రాజనాల వీరబాబు గోగిరెడ్డి నాగేశ్వరరావు కృష్ణ కోఆపరేటివ్ బ్యాంకు కోడూరు మేనేజర్ వెంకటేశ్వరరావు అన్ని సొసైటీ సెక్రటరీలు రాయపూడి వేణుగోపాలను పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలను తెలుసుకున్నారు, ఇంతమంది మిత్రులు నన్ను పరామర్శించి ఆశీస్సులు అందించినందుకు ఎంతో సంతోషంగా ఉందని వారి రుణం ఎప్పటికీ తీర్చుకోలేనని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,

## ఆకస్మిక తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే మండలి
## పులిగడ్డ గ్రామ పంచాయతీ
## ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్




అవనిగడ్డ సెప్టెంబర్ 19 శ్రీ వార్త ఉద్యోగులు విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేసి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ స్పష్టం చేశారు. శనివారం అవనిగడ్డ మండలం పులిగడ్డలోని స్వర్ణ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో సిబ్బంది హాజరు, వారి పనితీరు, ఎన్టీఆర్ భరోసా దరఖాస్తుల నమోదు ప్రక్రియ, త్రాగునీటి సరఫరా అంశాలు పరిశీలించారు. కార్యాలయం, ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.

## 3 కరపత్రాలు ఆవిష్కరిస్తున్న విశ్వహిందూ పరిషత్
## చవితి భక్తులు సందేశాన్ని తప్పక ఆచరించాలి



అవనిగడ్డ సెప్టెంబర్ 19 శ్రీ వార్త విశ్వ హిందూ పరిషత్ కృష్ణ జిల్లా అధ్యక్షులు బూరగడ్డ శ్రీ నాద్ గారి సూచన మేరకు శనివారం అవనిగడ్డ ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఏర్పాటు చేసిన వినాయక మండపం, పులిగడ్డ గౌడ పాలెం లో ఏర్పాటు చేసిన వినాయక మండపం, పులిగడ్డ పాత సెంటర్ లో ఏర్పాటుచేసిన వినాయక మండపం, పులిగడ్డ పల్లిపాలెం లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించి గణేష్ మండపాల ను ఏ సందర్భంలో ఏర్పాటు చేశారు వాటి యొక్క ప్రాముఖ్యతను వివరించి పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యతను గుర్తుచేసి పోలీసువారి సూచనలను పాటిస్తూ వినాయక నిమజ్జనం విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ప్రఖండ అధ్యక్షులు కమ్మిలి సుబ్రహ్మణ్యం, లంకమ్మ అమ్మవారి గుడి చైర్మన్ అన్నపురెడ్డి వెంకటస్వామి, అవనిగడ్డ ఖండ అధ్యక్షులు గరికిపాటి హరిబాబు, తుంగల దేవరాజ్, రేపల్లె వాసు, బండే శేషగిరి తదితర భక్తులు పాల్గొన్నారు

Pulisher,Owner and Editor kureti satish, printed by Teja cards and stationery ground floor 26-25-2durgi vari veedhi,opp Inox theater Gandhi nagar Vijayawada ,Andra Pradesh 520003.PRGS Nembar: APTEL/26/A4813, Editor: kureti satish,cell number:9866640784,H. No:21-651a,near Suvarna Kalyana mandapam,parasupeta machilipatnam Krishna Distric, Andra Pradesh.521001